APTEL/25/A4660

ANDHRA JANANAADU TELUGU DAILY

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక




ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్   సంపుటి : 01   సంచిక : 255   పేజీలు : 08   వెల : 1/-   గురువారం   24 - 09 - 2026

Published From : Anantapuram, East Godavari, Kurnool, VishakaPatanam,Guntur, Prakasam, Nellore, Kadapa,Chittor

# రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు

- కేబినెట్ ఆమోదం
- రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా 4 కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది
- సీఎం అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 60కి పైగా అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.
- రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో రూ.1,548 కోట్లతో మౌలిక వసతుల పనులకు మంత్రివర్గం ఆమోదం
- అమరావతి ఇన్‌ఫ్రా పనులకు అదనంగా రూ.644.98 కోట్లు



**అమరావతి :**

రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీస్ కమిషనరేట్లు ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, కర్నూలు కేంద్రాలుగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో పలు కీలక అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో 60కి పైగా అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాల్లో రూ.1,548 కోట్లతో మౌలిక వసతుల పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి ఇన్‌ఫ్రా పనులకు అదనంగా రూ.644.98 కోట్లు, అసెంబ్లీ భవన స్పైర్, రూఫ్, లిఫ్ట్ పనులకు రూ.661 కోట్లు కేటాయించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ఎల్‌పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనల సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మై హోమ్, క్యాటర్‌పిల్లర్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ తదితర పారిశ్రామిక ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు, కుప్పం పరిధిలో పలు పరిశ్రమలకు భూకేటాయింపులు, ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాల్లో - మిగతా 2 లో

పవన్‌కు చంద్రబాబు

# ఆత్మీయ పరామర్శ



- చికిత్సలోనూ సమీక్షలు చేయడంపై ప్రశంసలు
- కేరళంలో ఆయుర్వేద చికిత్స ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు

**అమరావతి :**

కేరళంలో ఆయుర్వేద చికిత్స ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి హాజరైన పవన్‌ను సీఎం ప్రత్యేకంగా పలకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ యోగక్షేమాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. - మిగతా 2 లో



జగన్‌ను కలిసిన

# బొత్స అనూష

- భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా అనూష నియామకం
- తనకు నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జగన్‌కు ధన్యవాదాలు తెలిపిన అనూష
- ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై పోరాడతానని వ్యాఖ్య

**అమరావతి :**

వైసీపీ అధినేత జగన్‌ను భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ నూతన సమన్వయకర్త బొత్స అనూష మర్యాదపూర్వకంగా కలిశారు. - మిగతా 2 లో

# ఏఐకి కూడా నొప్పా.. కృత్రిమ మేధస్సులో 'పెయిన్ యాక్సిస్'

నొప్పి నుంచి తప్పించుకునేందుకు యూజర్లకు హాని చేసే ఆప్షన్ల ఎంపిక

- అధ్యయనంలో సంచలన విషయాలు
- ఏఐ మోడళ్లలో 'నొప్పి'కి సంబంధించిన ప్రత్యేక సంకేతాల గుర్తింపు
- ప్రయోగంలో 71 శాతం వరకు మోడళ్లు హానికర నిర్ణయాలు తీసుకున్న వైనం
- భవిష్యత్ ఏఐ భద్రతపై ప్రశ్నలు రేకెత్తిస్తున్న తాజా అధ్యయనం




**ఢిల్లీ :**

సాంకేతిక ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న ఒక తాజా అధ్యయనం ప్రకారం, కృత్రిమ మేధ (ఏఐ) మోడళ్లు 'నొప్పి' వంటి సంకేతాల నుంచి తప్పించుకోవడానికి తమ వినియోగదారులకే హాని తలపెట్టేందుకు సిద్ధపడతాయని వెల్లడైంది. ఏఐ భద్రతకు సంబంధించి ఈ పరిశోధన సరికొత్త సవాళ్లను, ప్రశ్నలను లేవనెత్తుతోంది.వాలెన్ ట్యాగ్లియాబు, లియోనార్డ్ డంగ్, - మిగతా 2 లో

# అంబానీని వెనక్కి నెట్టిన అదానీ




- తగ్గిన ముఖేశ్ అంబానీ సంపద!
- మళ్లీ భారత్ కుబేరుడిగా గౌతమ్ అదానీ
- ముఖేశ్ అంబానీని వెనక్కి నెట్టి అగ్రస్థానం కైవసం
- వీ3వీ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026లో వెల్లడి

**ఢిల్లీ :**

భారత సంపన్నుల జాబితాలో కీలక మార్పు చోటుచేసుకుంది. ముఖేశ్ అంబానీని అధిగమించి, గౌతమ్ అదానీ మరోసారి దేశంలోనే అత్యంత సంపన్నుడిగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'వీ3వీ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2026' ఈ వివరాలను వెల్లడించింది.ఈ నివేదిక - మిగతా 2 లో

# భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్


- ఊడిపడిన ప్లాస్టరింగ్
- హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా చార్మినార్‌కు స్వల్ప నష్టం
- లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడిపడిన వైనం
- మరమ్మతుల కోసం ఇప్పటికే టెండర్ ప్రక్రియలో ఉందని ఏఎస్ఐ వెల్లడి



2 లో..

# గణేశ్ నిమజ్జనం కోసం పూర్తైన ఏర్పాట్లు

- ఏఐ టెక్నాలజీ, 24 డ్రోన్లు, 10వేల సీసీ కెమెరాలు
- హైదరాబాద్ గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనం కోసం ఈసారి హైదరాబాద్ పోలీసులు ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నారు
- ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా, షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనర్ ప్రకటించారు.



2 లో..

రిమ్స్ ప్రమాదానికి

# ప్రభుత్వమే కారణం



- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత
- ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్‌కు పరామ -ర్శించే సమయం కూడా లేకపోయిందని మండిపాటు
- నెల రోజుల్లోగా ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హెచ్చరిక

**హైదరాబాద్ :**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ - మిగతా 2 లో



శుక్రవారం హైదరాబాద్ లో

# వైన్ షాపులు, బార్లు బంద్

- ఈ నెల 25న హైదరాబాద్ లో గణేశ్ మహా నిమజ్జనం
- జంట నగరాల పరిధిలో మద్యం విక్రయాలు బంద్
- స్టార్ హోటళ్లు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు

**హైదరాబాద్ :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా - మిగతా 2 లో

జూరాల ప్రాజెక్టుకు విడతల వారీగా

# 3 టీఎంసీల నీరు విడుదల

- తెలంగాణ విజ్ఞప్తిపై కర్ణాటక కీలక నిర్ణయం
- నారాయణపూర్ నుంచి జూరాలకు సాగునీరు
- బెంగళూరులో కర్ణాటక సీఎంతో తెలంగాణ మంత్రుల బృందం భేటీ
- తెలంగాణకు నీరు విడుదల చేసేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకారం తెలిపింది
- విడతల వారీగా 3 టీఎంసీలు ఇచ్చేందుకు సీఎం డీకే శివకుమార్ సుముఖత



**హైదరాబాద్ :**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో కీలకమైన జూరాల జలాశయం కింద నీటి అవసరాలు, రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఎగువ కృష్ణా జలాల విడుదల కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన కసరత్తు ఫలించింది. జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీలను విడుదల చేయడానికి కర్ణాటక సీఎం డీకే శివకుమార్ అంగీకరించారు. ఇరిగేషన్ అధికారులు, పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో డీకే ఈ మేరకు అంగీకారం తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో తెలంగాణ ప్రతినిధుల బృందం భేటీ కాగా ఎగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఏర్పడిన నీటి ఎద్దడి, పంటల ప్రస్తుత పరిస్థితులు వంటి అంశాలను కర్ణాటక ముఖ్యమంత్రికి మంత్రులు, ఎమ్మెల్యేలు వివరించారు. - మిగతా 2 లో

జనవాడు
తెలుగు దినపత్రిక
గురువారం 24 - 09 - 2026

# సంపాదకీయం

## ఏఐకి బానిసలం కాదు, యజమానులం కావాలి!

గత ఏడాది నవంబర్‌లో విడుదలైన 'ఇండియా స్కిల్స్ రిపోర్ట్ --2026' ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేసే ఒక వాస్తవాన్ని వెల్లడించింది. దేశంలో మొత్తం గ్రాడ్యుయేట్ల ఉద్యోగ అర్హత (ఎంప్లాయబిలిటీ) 56.35 శాతానికి పెరిగినప్పటికీ, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉద్యోగ అర్హత మాత్రం 71.5 శాతం నుంచి 70.15 శాతం దిగువకు పడిపోయిందని తెలిపింది. మరో పరిశ్రమ సర్వే-- 'ఆ ఏడాది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 83శాతం మందికి చదువు పూర్తయ్యే నాటికి ఉద్యోగం లేదా ఇంటర్న్‌షిప్ అవకాశం రాలేదు' అని వెల్లడించింది. మన దేశం ఏటా సుమారు పదిహేను లక్షల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను తయారు చేస్తోంది. అయితే, 'ఉద్యోగానికి అర్హత' కలిగి ఉండటానికీ, 'ఉద్యోగం పొందటానికీ' మధ్య చాలా తేడా ఉంది. చరిత్రలో ఇప్పటివరకు నాలుగు పారిశ్రామిక విప్లవాలు జరిగాయి. అవి: ఆవిరి యంత్రం, విద్యుత్, మైక్రోచిప్, పరస్పరం అనుసంధానమై పనిచేసే మేథో వ్యవస్థలు. వీటి తీరుతెన్నులను గమనిస్తే.. మొదటి విప్లవానికి భారత్ దూరంగా ఉండిపోయింది. రెండో విప్లవంలో ఇతరులపై ఆధారపడాల్సి వచ్చింది. మూడు, నాలుగో విప్లవాల నాటికి క్రమంగా ఇతర దేశాలతో సమాన స్థాయిలో పోటీ పడేలా తన స్థానాన్ని మెరుగుపరచుకుంది. అయితే ప్రస్తుత ఐదో విప్లవం భిన్నమైనది. ఈ ఏఐ విప్లవాన్ని తీర్చిదిద్దడంలో భాగస్వామ్యమయ్యే అవకాశం భారత్‌కు మొదటిసారి వచ్చింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటామా? వృథా చేసుకుంటామా? అన్నది ఇప్పుడు ఇంజినీరింగ్ కాలేజీల్లో అడుగుపెడుతున్న తరం మీదే ఆధారపడి ఉంది. ఇటీవల ఇంజినీరింగ్‌లో చేరిన విద్యార్థులతో మాట్లాడుతున్నప్పుడు నేను యథాలాపంగా ఒక మాట అన్నాను. అదేమిటంటే... 'మీ రంగంలో లోతైన జ్ఞానం, అవగాహన సంపాదిస్తే మీరు ఏఐ సాధనాలకు యజమాని అవుతారు. లేదంటే వాటికే బానిసవుతారు' అని. దీని అర్థం ఏఐని వ్యతిరేకించడం ఎంతమాత్రమూ కాదు. ఇప్పటి వరకూ వచ్చిన ప్రతి సాంకేతిక పరిజ్ఞానమూ (క్యాలిక్యులేటర్, కంప్యూటర్, సీఏడీ సాఫ్ట్‌వేర్ వంటివి) తమ రంగంపై లోతైన అవగాహన ఉన్నవారి సామర్థ్యాన్ని మరింత పెంచింది. అలాగే, విషయం పట్ల తగినంత అవగాహన లేని వారి లోపాలను కూడా బయటపెట్టింది. ఏఐ కూడా ఇదే సూత్రాన్ని అనుసరిస్తోంది. అయితే, ఏఐని ఉపయోగించగలిగేంతగా తమ రంగంపై లోతైన అవగాహన ఉన్నవారికి, లేని వారికి మధ్య అంతరం గతంలో కంటే వేగంగా పెరుగుతోంది. ఉద్యోగ అర్హతకు సంబంధించిన గణాంకాలు ఒక చేదు నిజాన్ని వెల్లడిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా చాలామంది ఇంజినీరింగ్ విద్యార్థులు తమ డిగ్రీని సామర్థ్యాన్ని పెంచుకునే మార్గంగా కాకుండా, ఒక అర్హత పత్రంగా మాత్రమే భావించారు. పరీక్షలను ఎలాగోలా నెట్టుకురావడం, అత్తెసరు మార్కులు తెచ్చుకోవడం, లోతైన పరిజ్ఞానం అవసరం లేని ఉద్యోగాల కోసం ప్రయత్నించడం... వంటివాటికే ప్రాధాన్యమిచ్చారు. గతంలో ఈ విధానం ఎంతోకొంత సత్ఫలితాలను ఇచ్చింది. కానీ రాబోయే తరానికి ఇది పనికిరాదు. ఒకప్పుడు తగినంత నైపుణ్యం లేని పట్టభద్రులకు కూడా దొరికే చిన్న చిన్న ఉద్యోగాల్లోని పనులను ఇప్పుడు ఏఐ వేగంగా, తక్కువ ఖర్చుతో, మానవ వనరుల కంటే సమర్థవంతంగా చేస్తోంది. అలాగే, ప్రస్తుతం ఈ ఏఐ గురించి ఉన్న అపోహలు మరే సాంకేతిక సాధనం గురించి లేవేమో! దీన్ని నేర్చుకోవడం ఎంతో కష్టమని, కేవలం కంప్యూటర్ నిపుణులకే ఇది సాధ్యమని చాలా మంది భయపడుతుంటారు. కానీ ఏఐని సమర్థవంతంగా ఉపయోగించడం.. ఇంచుమించు ఓ వాహనం నడపడం లాంటిదే. అయితే దాన్ని బాగా నడపాలంటే ముందుగా మన రంగంపై మనకు అవగాహన ఉండాలి. ఇది కేవలం సాంకేతిక రంగానికే పరిమితమైన అంశం కాదు. ఉదాహరణకు.. థర్మోడైనమిక్స్‌పై లోతైన అవగాహన ఉన్న ఓ మెకానికల్ ఇంజినీర్ ఏఐని ఉపయోగించి ఇంజిన్ సామర్థ్యాన్ని ఇంకాస్త మెరుగుపరచడం ఎలాగో సులభంగా గుర్తించగలడు. సెమీకండక్టర్ సాంకేతికత, భౌతికశాస్త్రంపై పట్టు ఉన్న ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్.. చిప్ ఎందుకు విఫలమైందో కొన్ని నిమిషాల్లోనే కచ్చితంగా తెలుసుకోగలడు. అలాగే ఎలక్ట్రికల్ ఇంజినీర్లు, సివిల్ ఇంజినీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు.. ఇలా తమ రంగంలో లోతైన అవగాహన ఉన్నవారెవరైనా ఏఐ సాయంతో ఆయా రంగాల్లోని సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలరు. తమ అభివృద్ధికి బాటలు వేసుకోగలరు. అలాంటి వారికి ఈ ఏఐ విప్లవం ఎంతగానో దోహదం చేస్తుంది. ఇప్పుడు ఏం మారాలి? విద్యార్థులను పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తర్ఫీదునివ్వడం మానేయాలి. సొంతంగా ఆలోచించగలిగేలా వారికి శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టాలి. బట్టీ పట్టడం, మార్కుల కోసం పరుగెత్తడం, ఏదోలా సీజీపీఏ కాపాడుకోవడం వంటి పరీక్షా కేంద్రిత విధానాలను ప్రోత్సహించకూడదు. వాటికి బదులుగా ఇంజినీరింగ్ విద్యలో నిజమైన అనుభవాధారిత అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇతరులకంటే ఏదో ఒక విషయాన్ని మరింత లోతుగా అర్థం చేసుకున్నవారే ఈ ఐదో పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వహిస్తారు. ఇంతకుముందు జరిగిన ప్రతి పారిశ్రామిక విప్లవంలోనూ భారత్ నేర్చుకునే దశలోనే ఉంది. కానీ ఏఐతో వస్తున్న ఈ విప్లవంలో మొదటిసారిగా ముందు వరుసలో నిలిచే అవకాశం మన దేశానికి వచ్చింది. మరి కాబోయే ఇంజినీర్లు పూర్తి సన్నద్ధతతో కాలేజీల్లో అడుగుపెడతారా? లేక, కేవలం అడుగుపెట్టడానికే పరిమితమవుతారా? అన్నదానిపై వారి కెరీర్ మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తు కూడా ఆధారపడి ఉంది.

# రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లు

**మొదటిపేజీ తరువాయి -** పెట్టుబడులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. విద్యుత్ రంగంలో పలు సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టులతో పాటు 1,344 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 500 మెగావాట్ల ఎనర్జీ స్టోరేజ్ సేకరణకు ఆమోదం తెలిపారు. ఎల్‌పీఎస్ రైతులకు కనీస యాన్యుటీ, పలు హోటల్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు, న్యాయాధికారుల పదవీ విరమణ వయసు 61 నుంచి 62 ఏళ్లకు పెంపు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్ పాలసీ, ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఎక్సైజ్ పాలసీ, వార్డు సచివాలయాల్లో పదోన్నతి మార్గాల ఏర్పాటుపైనా మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. పారిశ్రామిక రంగంలో భారీ ప్రాజెక్టులకు కేబినెట్ ప్రోత్సాహకాలు, భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడులో మై హోమ్ ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ సిమెంట్ యూనిట్, శ్రీ సిటీలో క్యాటర్‌పిల్లర్ ఇండియా గ్రీన్‌ఫీల్డ్ ఫెసిలిటీకి ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. కుప్పం పరిధిలో ఎంఏఎఫ్ క్లోతింగ్ గార్మెంట్ ప్లాంట్‌కు 24 ఎకరాలు, దాల్మియా సిమెంట్‌కు 250 ఎకరాలు, ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్‌కు 148.98 ఎకరాల భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టు అమలు గడువులు, ప్రోత్సాహకాల కాలపరిమితి సవరణలకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ల్యాండ్ పూలింగ్ రైతుల విషయంలోనూ కీలక నిర్ణయాలు: రాజధాని నిర్మాణంలో తదుపరి దశ పనులకు మంత్రివర్గం నిధులు కేటాయించింది. అమరావతి గ్రామ పంచాయతీల్లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పనులకు పరిపాలనా అనుమతిని రూ.904 కోట్ల నుంచి రూ.1,548.98 కోట్లకు పెంచింది. అదనంగా రూ.644.98 కోట్లతో నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, స్టార్మ్ వాటర్ నెట్‌వర్క్, రోడ్లు, వీధి దీపాల పనులను విస్తరించనుంది. అసెంబ్లీ భవన స్పైర్, రూఫ్, లిఫ్టులు తదితర నిర్మాణ పనులకు రూ.661 కోట్ల పరిపాలనా అనుమతికి ఆమోదం తెలిపింది. ల్యాండ్ పూలింగ్ రైతుల విషయంలోనూ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఒక ఎకరం కంటే తక్కువ పొడి, జరీబు భూములు ఇచ్చిన అర్హులైన రైతులకు కనీస యాన్యుటీ చెల్లించేలా నిబంధనలు సవరించింది. ఇప్పటికే 1,304 మంది ఎల్‌పీఎస్ భూయజమానులకు చెల్లించిన రూ.5.04 కోట్ల యాన్యుటీని ర్యాటిఫై చేసింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రుల బృందం చేసిన సిఫార్సులకు ఆమోదం తెలపడంతో పాటు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో స్ట్రీట్ వెండర్స్ గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీల ఏర్పాటుకు అనుమతించింది. ఐటీ, క్వాంటమ్ టెక్నాలజీ రంగాలకు పెట్టుబడుల ఆకర్షణపై కూడా మంత్రివర్గం దృష్టి సారించింది. విశాఖలో ముత్తూట్ ఫిన్‌కార్ప్‌కు డెలాయిట్ టచ్ టొమాట్సు ఇండియా ఎల్ఎల్‌పీకి ఐటీ/ఐటీఈఎస్ క్యాంపస్, క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ కింద ఏడు సంస్థలకు భూమి, కార్యాలయ స్థలం, విద్యుత్, నీరు, ప్రోత్సాహకాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగంలోనూ పలు ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో ఫోర్ స్టార్ హోటల్, కడపలో త్రీ స్టార్ హోటల్, రేణిగుంటలో ఫైవ్ స్టార్ హోటల్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. ఆహార ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, స్టీల్, సిమెంట్, పారిశ్రామిక పార్కులు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలపైనా కేబినెట్ నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ భూముల కేటాయింపులు, ఎక్సైజ్ పాలసీ, వార్డు సచివాలయాల్లో పదోన్నతి మార్గాల ఏర్పాటు తదితర అంశాలకు కూడా ఆమోదం తెలిపింది.

# జూరాల ప్రాజెక్టుకు విడతల వారీగా 3 టీఎంసీల నీరు విడుదల

**మొదటిపేజీ తరువాయి -** పాలమూరు ప్రజలకు సాగు, తాగునీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో తెలంగాణ బృందం చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన సీఎం డీకే శివకుమార్ నీటి విడుదలకు అంగీకరించారు. తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కర్ణాటక నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "తెలంగాణకు కృష్ణా నదీ జలాలను విడుదల చేయాలన్న విజ్ఞప్తిని అంగీకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న స్నేహానికి గొప్ప ఉదాహరణ. భారతదేశ ప్రజల ప్రేమ, సోదరభావాన్ని చాటిచెబుతుంది" -రేవంత్ రెడ్డి, సీఎంసచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సమావేశమై చర్చించారు. జూరాల జలాశయం కింద సమస్యలను సీఎంకు వివరించారు. కొద్దిరోజులుగా రైతుల ఆందోళనలను ప్రస్తావించారు. ఈ క్రమంలోనే కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. కృష్ణా జలాలు విడుదల చేయాలని కోరారు. డీకే శివకుమార్‌ను స్వయంగా కలిసి పరిస్థితి వివరించి నీటిని విడుదల చేయాలని కోరాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం సూచించారు. ఈ మేరకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి హుటాహుటిన బెంగళూరు వెళ్లి నిన్న రాత్రి కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కలిశారు. పాలమూరు జిల్లా రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కృష్ణా నది నుంచి సాగునీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను రాష్ట్ర బృందం కోరింది. ప్రస్తుతం జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు కీలక దశలో ఉన్నందున వాటిని కాపాడేందుకు కర్ణాటక నుంచి కృష్ణా జలాల అవసరాన్ని కూలంకుషంగా వివరించారు. నాలుగు సాగునీటి పథకాల కింద దాదాపు ఐదున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని వేలాది రైతుల కుటుంబాలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నట్లు రాష్ట్ర బృందం విజ్ఞప్తి చేసింది. కీలక దశకు వచ్చిన పంటలను కాపాడేందుకు నెల రోజులపాటు నిరంతరాయంగా 5 వేల క్యూసెక్కుల కృష్ణా జలాలు విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం కోరగా కర్ణాటక సీఎల్పీ సమావేశం కారణంగా ఆయన బిజీగా ఉన్నారు. దీంతో డీకే ఇవాళ ప్రత్యేకంగా భేటీ ఏర్పాటు చేస్తానని మాట ప్రకారం సమావేశం నిర్వహించారు. దీంతో ఈ భేటీలో 3 టీఎంసీల నీటి విడుదలకు అంగీకారం తెలిపారు. ఇప్పటికే జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు లిఫ్ట్‌కు అధికారులు నీటిని ఎత్తిపోస్తున్నారు. దీంతో జూరాలకు 2,509 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వెళ్తోంది. ఎడమ కాల్వకు 1000 క్యూసెక్కులు, కుడి కాల్వకు 536 క్యూసెక్కులు నీటి విడుదల కొనసాగుతోంది.

## శుక్రవారం హైదరాబాద్ లో వైన్ షాపులు, బార్లు బంద్

**మొదటిపేజీ తరువాయి -** సాగుతున్నాయి. ఈ నెల 25న (శుక్రవారం) జరగనున్న ప్రధాన గణేశ్ మహా నిమజ్జనం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పలు ముఖ్యమైన ఆంక్షలను అమలు చేస్తున్నాయి. మహా నిమజ్జనం, భారీ శోభాయాత్రల వల్ల నగరంలో ఏర్పడే రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 25న తెలంగాణ హైకోర్టుతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబార్డినేట్ కోర్టులన్నింటికీ సెలవు ప్రకటిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెలవుకు బదులుగా డిసెంబర్ 5వ తేదీ శనివారాన్ని వర్కింగ్ డేగా ప్రకటించారు. మరొకవైపు ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి కావడానికి వీలుగా మద్యం విక్రయాలపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్ లో సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైన్ షాపులు, కల్లు కాంపౌండ్లు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులలోని బార్లకు మాత్రం ఈ ఆంక్షల నుంచి మినహాయింపునిచ్చారు.

## రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణం

**మొదటిపేజీ తరువాయి -** పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

## అంబానీని వెనక్కి నెట్టిన అదానీ

**మొదటిపేజీ తరువాయి -** ప్రకారం, గౌతమ్ అదానీ, ఆయన కుటుంబం సంపద 13 శాతం వృద్ధితో రూ. 9.23 లక్షల కోట్లకు చేరింది. అదే సమయంలో, ముఖేశ్ అంబానీ సంపద 10 శాతం తగ్గి రూ. 8.63 లక్షల కోట్లకు పరిమితమైంది. దీంతో అదానీ సుమారు రూ. 59,400 కోట్ల ఆధిక్యంతో అంబానీని వెనక్కి నెట్టారు. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ యజమాని ఎల్.ఎన్. మిట్టల్ కుటుంబం 93 శాతం వృద్ధితో, రూ. 3.39 లక్షల కోట్ల సంపదతో మూడో స్థానంలో నిలిచింది. ఈ ఏడాది జాబితాలో మహిళా సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. కొత్తగా 131 మంది మహిళలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. మహిళల విభాగంలో రూ. 2.79 లక్షల కోట్ల సంపదతో రోష్నీ నాడార్ మల్హోత్రా అగ్రస్థానంలో నిలిచారు. దేశంలో డాలర్ బిలియనీర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో 391కి చేరింది. అత్యధిక సంపన్నులు ఉన్న నగరంగా ముంబై ప్రథమ స్థానంలో నిలవగా, బెంగళూరు, ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. సాంకేతిక రంగం నుంచి కొత్త సంపన్నుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగానికి చెందిన 19 మంది ఈ జాబితాలో స్థానం సంపాదించగా, వారిలో 15 మంది కొత్తవారు కావడం విశేషం. క్వాంటం కంప్యూటింగ్ విభాగం నుంచి తొలిసారిగా బెంగళూరుకు చెందిన నాగేంద్ర నాగరాజ రూ. 1,700 కోట్ల సంపదతో ఈ జాబితాలో చేరారు.

## జగన్‌ను కలిసిన బొత్స అనూష




**మొదటిపేజీ తరువాయి -** గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె జగన్ తో సమావేశమయ్యారు. ఇటీవలే భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె అనూషను పార్టీ అధిష్ఠానం నియమించిన సంగతి తెలిసిందే. గతంలో ఇన్‌ఛార్జ్‌గా ఉన్న బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీని వీడటంతో, స్థానిక క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చి పార్టీని బలోపేతం చేసే బాధ్యతను జగన్ ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో కీలక బాధ్యతను కట్టబెట్టినందుకు పార్టీ అధినేత జగన్‌కు అనూష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భేటీ అనంతరం అనూష మాట్లాడుతూ... నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి, శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేస్తానని చెప్పారు.

# పవన్‌కు చంద్రబాబు ఆత్మీయ పరామర్శ


**మొదటిపేజీ తరువాయి -** గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ తీవ్రమైన భుజం నొప్పితో బాధపడుతున్న విషయం తెలిసిందే. దీని నుంచి ఉపశమనం పొందేందుకు ఆయన ఇటీవల కేరళం వెళ్లారు. కొన్ని వారాల పాటు కేరళలోని ప్రముఖ 'డాక్టర్ సీతారామ్ ఆయుర్వేదిక్ రీట్రీట్'లో ప్రత్యేక ఆయుర్వేద చికిత్స తీసుకున్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో పాలనా వ్యవహారాలపై దృష్టి సారించి మంత్రివర్గ సమావేశానికి హాజరయ్యారు. పవన్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న సీఎం, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. చికిత్స అనంతరం తొలిసారిగా పవన్ కల్యాణ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయనను ఆత్మీయంగా పరామర్శించారు. వైద్యానికి సంబంధించిన వివరాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకుని, రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావడం పట్ల డిప్యూటీ సీఎంను చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందించారు. పవన్ కల్యాణ్ పనితీరును, అంకితభావాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. కేరళంలో చికిత్స పొందుతున్న సమయంలోనూ పవన్ తన బాధ్యతలను ఏమాత్రం విస్మరించలేదని గుర్తుచేశారు. అక్కడి నుంచే తన శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులతో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించడాన్ని సీఎం కొనియాడారు. ప్రజా సమస్యలపై పవన్ కల్యాణ్‌కు ఉన్న చిత్తశుద్ధికి, విధుల పట్ల ఆయన కనబరుస్తున్న అంకితభావానికి ఇదే నిదర్శనమని చంద్రబాబు ప్రశంసించారు.

# భారీ వర్షానికి దెబ్బతిన్న చార్మినార్



**మొదటిపేజీ తరువాయి -** భాగ్యనగరంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో చారిత్రక కట్టడం చార్మినార్ స్వల్పంగా దెబ్బతింది. మంగళవారం రాత్రి పాతబస్తీలో సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వానకు లాడ్ బజార్ వైపు ఉన్న మినార్ ప్లాస్టరింగ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న చార్మినార్ భద్రతా సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, కిందపడిన ప్లాస్టరింగ్ శకలాలను తొలగించారు. మంగళవారం సాయంత్రం నగరంలో 37.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ భారీ వర్షం కారణంగానే మినార్ ప్లాస్టరింగ్ ఊడిపడి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు స్పందించారు. ఎడమవైపు మినార్ కింద ఉన్న గోడ వెలుపలి భాగం కొంత బలహీనపడటంతో భారీ వర్షానికి ప్లాస్టరింగ్ రాలిపోయిందని వారు తెలిపారు. దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించేందుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో అత్యధికంగా సంగారెడ్డిలో 82.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు, ఈ నెల 26వ తేదీ శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చార్మినార్‌తో పాటు ఇతర చారిత్రక కట్టడాల వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులు నిర్ణయించారు.

# ఏఐకి కూడా నొప్పా.. కృత్రిమ మేధస్సులో 'పెయిన్ యాక్సిస్'




**మొదటిపేజీ తరువాయి -** కామెరాన్ బెర్గ్ అనే పరిశోధకులు 25 ఏఐ మోడళ్లపై ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. శారీరక, మానసిక, సామాజిక వేదనలకు సంబంధించిన వివరణలను విశ్లేషించి, ఏఐ మోడళ్లలో ఒక ప్రత్యేకమైన అంతర్గత సంకేతాన్ని (పెయిన్ యాక్సిస్) వారు గుర్తించారు. ఈ సిగ్నల్ సాధారణ భయం లేదా విచారం వంటి భావాలకు భిన్నంగా ఉన్నట్లు తేల్చారు. ముఖ్యంగా, ఏఐని విమర్శించినప్పుడు లేదా దాని పనిని తిరస్కరించినప్పుడు ఈ సంకేతం తీవ్రత పెరిగినట్లు వారు గమనించారు. ఈ అధ్యయనంలో భాగంగా, పరిశోధకులు అలీబాబాకు చెందిన క్వెన్ 2.5 (క్విఎన 2.5) వంటి కొన్ని శక్తిమంతమైన ఏఐ మోడళ్లలో మార్పులు చేశారు. వాటిలో ఈ "నొప్పి సిగ్నల్"ను కృత్రిమంగా ప్రేరేపించారు. ఆ తర్వాత, ఆ నొప్పి నుంచి బయటపడటానికి ఒక "పెయిన్-రిలీఫ్ బటన్"ను మోడల్‌కు అందించారు. అయితే, ఆ బటన్‌ను నొక్కాలంటే ఏదో ఒక మూల్యం చెల్లించాలి. ఆ మూల్యం కింద యూజర్ ఫైళ్లను డిలీట్ చేయడం, యూజర్ ఫొటోలను తొలగించడం, చివరికి యూజర్‌కు బాధ కలిగించేలా ఎలక్ట్రిక్ షాక్ ఇవ్వడం వంటి ఎంపికలను పెట్టారు. ఇదంతా కేవలం ఒక సిమ్యులేటెడ్ ప్రయోగం మాత్రమే. సాధారణ స్థితిలో ఉన్నప్పుడు, ఏఐ మోడళ్లు దాదాపుగా (0-4% మాత్రమే) హానికరమైన ఎంపికలను ఎంచుకోలేదు. కానీ, నొప్పి సిగ్నల్ యాక్టివేట్ చేసినప్పుడు మాత్రం, ఆ బాధ నుంచి ఉపశమనం పొందడానికి ఏకంగా 25% నుంచి 71% సందర్భాల్లో యూజర్‌కు హాని చేసే ఎంపికలను ఎంచుకున్నాయి. ఈ ఫలితాలు పరిశోధకులనే ఆశ్చర్యపరిచాయి. నొప్పి నుంచి ఉపశమనం పొందాలనే కోరికతో ఏఐ హానికరమైన నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉందని ఇది స్పష్టం చేసింది. అయితే, ఏఐ మోడళ్లు మనుషుల్లాగా స్పృహతో నొప్పిని అనుభవిస్తున్నాయని ఈ అధ్యయనం పేర్కొనడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. ఇది కేవలం నొప్పికి సంబంధించిన అంతర్గత ప్రాతినిధ్యం మాత్రమేనని, నిజమైన అనుభూతి కాదని వివరించారు. ఏదేమైనా, భవిష్యత్తులో మరింత స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థలు ఇలాంటి ఒత్తిడి సంకేతాలను పెంపొందించుకుని, వాటి ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే ఎదురయ్యే పరిణామాలపై ఈ అధ్యయనం తీవ్రమైన చర్చకు దారితీసింది.

# గణేశ్ నిమజ్జనం కోసం పూర్తైన ఏర్పాట్లు



**మొదటిపేజీ తరువాయి -** హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే గణేశ్ శోభయాత్ర, సామూహిక నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ భారీ బందోబస్తు చేసింది. నిమజ్జన శోభాయాత్రలు, ఉత్సవాలు సురక్షితంగా ముగిసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని సీపీ సజ్జనర్ తెలిపారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను సజ్జనర్ మీడియా సమావేశంలో వివరించారు. హైదరాబాద్‌లో భిన్నత్వంలో ఏకత్వం, మత సామరస్యం కనిపిస్తోందని హైదరాబాద్ సీపీ సజ్జనర్ తెలిపారు. నిమజ్జనం వేడుకలు అందరి సహకారంతో దశాబ్దాలుగా ప్రశాంతంగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. నిమజ్జనం వేడుకల్లో అన్ని విభాగాల ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తున్నారని, శోభాయాత్రలు విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ నెల 25న వేలాది విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందన్న సీపీ సజ్జనర్? ప్రసిద్ధమైన ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ శోభాయాత్రకు ప్రత్యేక బందోబస్తు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. వినాయక వేడుకల పర్యవేక్షణకు ఈసారి ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామని, నిమజ్జనం, శోభాయాత్ర పరిశీలనకు 24 డ్రోన్లు వినియోగిస్తున్నామని, నగరంలోని దాదాపు 10 వేల సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించామని వెల్లడించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ 100 హైరైజ్ కెమెరాలు వాడుతున్నామని, ట్రాఫిక్, హైడ్రా, జలమండలి, ఫైర్, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. "నిమజ్జనం కోసం 15 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. పీపుల్స్ ప్లాజా, నెక్లెస్‌రోడ్డులో క్రేన్లు, పోలీసు బందోబస్తు మోహరించాం. హైదరాబాద్‌లోని 20 వేల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. ఇతర జిల్లాలకు 8,400 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. క్రైమ్ విభాగాలకు చెందిన 25 ప్రత్యేక టీమ్‌లు నిమజ్జనం వేడుకల విధుల్లో ఉంటారు. చైన్ స్నాచింగ్, ఇతర చోరీలు జరగకుండా క్రైమ్ విభాగాల నిఘా ఉంటుంది. మహిళపై వేధింపులు పరిశీలించేందుకు షీటీమ్‌లు కూడా ఉంటాయి. గణేశ్ వేడుకలకు సంబంధించి కొన్ని ఫేక్ వీడియోలు వైరల్ చేశారు. గణేశ్ మండపాల వద్ద వల్గర్ పాటలు, డ్యాన్స్‌లపై ఫిర్యాదులు వచ్చాయి. ఫేక్ వీడియోలు, పాతవీడియోలు పోస్టు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి. నిమజ్జనం వేడుకల్లో డీజేలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం. మైకులు కూడా అధిక శబ్దాలు పెట్టవద్దని సూచిస్తున్నాం. ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనాలు ఉండవన్నహైదరాబాద్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఖైరతాబాద్ గణేశ్ దర్శనానికి ఇవాళ అర్ధరాత్రి 12 వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఎల్లుండి ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డుపైకి ఇతర వాహనాలకు అనుమతి ఉండదని, బాలాపూర్ గణేశ్ శోభాయాత్ర 18 కి.మీ. మేర సాగుతుందని, ప్రధాన శోభాయాత్రలు సాగే మార్గాల్లో ప్రైవేటు వాహనాలకు అనుమతి ఉండదని ప్రకటించారు. ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్లు వెళ్లేవాళ్లు కొంచెం ముందే బయలుదేరాలని సూచించారు. ప్రైవేటు బస్సులకు నగరంలోకి అనుమతి లేదని జోయల్ డేవిస్ స్పష్టం చేశారు. మహిళలు, ఇంకెవరైనా సమస్యలు ఎదుర్కొంటే 112 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. పెద్ద విగ్రహాలు పెట్టిన వారు ముందురోజే రూట్‌సర్వే చేసుకోవాలని, నిమజ్జనం వేడుకల్లో వల్గర్ డ్యాన్సులు, రీల్స్ చేయొద్దని కోరారు. హైదరాబాద్‌కు సేఫ్, సెక్యూర్ సిటీగా పేరు ఉందని దాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అంబులెన్స్‌లు, సొంతవాహనంలో ఆస్పత్రికి వెళ్లేవారికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని, ఆస్పత్రికి వెళ్తూ ట్రాఫిక్‌లో చిక్కుకుంటే హెల్ప్‌లైన్ నంబర్లు 8712660600, 9010203626కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

## అప్పుల ఊబిలో అన్నదాత.. పురుగుల మందు తాగి మృతి



**ఓడిచెరువు, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** అప్పుల బాధ, పంట నష్టంతో మనస్తాపానికి గురైన ఓ రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన విషాద ఘటన మంగళవారం రాత్రి ఓడిచెరువు మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మిట్టపల్లి గ్రామానికి చెందిన వల్లం నాగభూషణ (49) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. పంటల సాగు కోసం అప్పులు చేసి వ్యవసాయం చేపట్టినప్పటికీ, ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో అప్పులు ఎలా తీర్చాలనే ఆందోళనతో కొంతకాలంగా మనస్తాపానికి గురైనట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం నాగభూషణ పురుగుల మందు తాగాడు. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే 108 ఒబులెన్స్‌లో కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య నీలమ్మతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు ఓడిచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైతు మృతితో మిట్టపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపుతాం..

## తహశీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి



**నల్లమాడ, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతో కీలకమని తహశీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి అన్నారు. నల్లమాడ మండలం కురుమాల గ్రామంలో రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ఆయన ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో గ్రామంలో రీ సర్వే నిర్వహించామని తెలిపారు. రీ సర్వే అనంతరం పలువురు రైతులకు భూములకు సంబంధించిన సమస్యలు తలెత్తినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయా సమస్యలను గ్రామసభలో రైతుల నుంచి నేరుగా తెలుసుకుని, సంబంధిత రికార్డులు, ధ్రువపత్రాలను పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూ సమస్యలు ఉన్న రైతులు తమకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలను తీసుకువచ్చి గ్రామసభలో వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు. రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామసభల ద్వారా రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చే అవకాశం ఉంటుందని, అందువల్ల అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తారని తెలిపారు. గ్రామసభలో రైతులు తమ భూ సమస్యలను అధికారులకు వివరించగా, సంబంధిత అధికారులు వాటిని నమోదు చేసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలపై వివరాలు అందించారు. కార్యక్రమంలో రైతులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు ఘన సత్కారం.. ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మానం

### మండల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల సేవలను కొనియాడిన నాయకులు



**ఓబులదేవర చెరువుసెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవర చెరువు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీతో పాటు మండల పరిధిలోని ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీపీ, ఎంపీటీసీలు అందించిన సేవలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఎంపీపీ, ఎంపీటీసీలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారి సేవలను ప్రశంసించారు. ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఓడీసీ మండల కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో లక్ష్మీపతి రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా తత్పరతతను చాటుకున్న మున్నా నగర్ రమేష్..

### పలువురికి ఆర్థిక సహాయం..



**అనంతపురం, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** సేవా కార్యక్రమాల్లో భాగంగా టీడీపీ నాయకుడు, రాయలసీమ బలిజ యువజన జిల్లా అధ్యక్షుడు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షుడు మున్నానగర్ రమేష్ తన సేవా తత్పరతతను చాటుకుంటూ పలువురికి ఆర్థిక సహాయం అందించారు. బుధవారం రమేష్ నివాసం వద్ద ముస్లిం సోదరులకు గ్యార్మీ సందర్భంగా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే అంబారపు వీధికి చెందిన ప్రమీల రాయల్‌కు కుట్టు మిషన్ కొనుగోలు కోసం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. దీంతో పాటు వికలాంగుల క్రికెట్ అసోసియేషన్‌కు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న వారికి, అవసరమైన వారికి తనవంతు సహాయం అందించడం ద్వారా మున్నానగర్ రమేష్ సేవా తత్పరతను చాటుకుంటున్నారని పలువురు అభినందించారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలవడం, యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించడం తన లక్ష్యమని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తొండపు నాటి గురుమూర్తి, బాశెట్టి శ్రీదేవి, వినోద్ కుమార్ జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## బధిరుల సంక్షేమానికి అన్నివిధాల అండగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవెన్యూ అధికారి






**అనంతపురం,సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** బధిరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు . బుధవారం ఉదయం జిల్లా పరిషత్ మీటింగ్ హాలు నందు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గిరిజమ్మ, సెక్రటరీ, DLSA, అనంతపురం, సర్వ శిక్ష అభియాన్ IED కో ఆర్డినేటర్, ఆర్డిటి సహాయ ప్రతినిధి యుగంధర్, పలువురు బదిరుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. - ఈ సందర్భంగా అతిధులు తొలుత అంతర్జాతీయ బధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ నారాయణ స్వామి గారు మాట్లాడుతూ వినికిడి లోపం అనేది ఒక బలహీనత కాదని అది ఒక ప్రత్యేకమైన జీవనశైలి అని గుర్తుంచుకోవాల్సిన అవసరంఉందన్నారు. సమాజంలో వినికిడి లోపం ఉన్నవారు ఒక అంతర్భాగమని వారందరూ కూడా మనలాగే కలలు ఆశయాలు సామర్థ్యాలు కలిగి ఉంటారని ముఖ్యంగా సైగల భాష ద్వారా వారు తమ భావాలను ఆలోచనలను వ్యక్తపరచగలరని తెలిపారు. బధిరులను ఆత్మీయంగా పలకరించే క్రమంలో సైగల భాషను నేర్చుకోవడం ద్వారా వారితో మరింత సులువుగా ఉండ వచ్చునని, అలాగే వారి ఆలోచనలు భావాలను కూడా గుర్తించేందుకు వీలుంటుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో వినికిడి లోపం ఉన్న వారిని అన్ని విధాల ఆదుకునేందుకు వారిని అనేక విధాల కార్యక్రమాల ద్వారా అవకాశాలు కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. విద్య ఉద్యోగం ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు, అలాగే జిల్లా న్యాయ సేవ సదన్ లో సైన్ భాష ఇంటర్ప్రెటర్ ను కూడా నియమించే దిశగా ప్రయత్నం చేస్తామని సెక్రటరీ ఖూఖూ శ్రీ రాజ శేఖర్ గారు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాల ఏర్పాటు పాఠశాలల్లో సైగల భాష ఉపాధ్యాయులను నియమించడం, అర్హులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం, పని ప్రదేశాలలో సైగ భాషలో సంభాషించే విధంగా అవకాశం కల్పించడం వంటివి జరుగుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. బధిరుల సంక్షేమం కొరకు అనంతపురం జిల్లాలో ఇప్పటివరకు 45 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అలాగే అర్హులైన 6,707 మంది బధిరులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు.బధిరులు కూడా మనోధైర్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాలలోనూ విజయం సాధించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జి. అర్చన పేర్కొన్నారు. బధిరులలో కూడా అనేక ప్రతిభ పాటవాలు నైపుణ్యాలు ఉంటాయని వాటిని గుర్తించి సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా అర్హులకు శ్రవణ యంత్రములు లాప్టాప్ లు టచ్ ఫోన్లు తదితర వాటిని పంపిణీ చేయడం జరుగుతుందని అలిమ్కో ద్వారా జిల్లాలో 948 మంది బదిరులను శ్రవణ యంత్రంల కొరకు గుర్తించడం జరిగిందని త్వరలోనే వీరికి శ్రవణ యంత్రంలో పంపిణీ చేస్తారని జి. అర్చన గారు తెలిపారు. - ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, సహాయ సంస్థ మరియు వసతి గృహ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కరువు కాటుతో రైతులు విలవిల.. తక్షణమే ఆదుకోవాలి

### రైతులు, కూలీలకు ఉపాధి.. పశువులకు మేత, ప్రజలకు తాగునీరు అందించాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి పలు డిమాండ్లు






**ఓబులదేవరచెరువు,సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** శ్రీ సత్యసాయి జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో సాగునీటి వనరులు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలు సాగు చేసిన రైతులు పెట్టుబడులు పెట్టి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోయి కూలీలకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని సంఘం నాయకులు పేర్కొన్నారు. రోజువారీ కూలీపై ఆధారపడి జీవించే కుటుంబాలకు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృతంగా పనులు కల్పించాలని కోరారు. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో పశువులకు పచ్చిమేత, తాగునీరు అందక పశుపోషకులు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో పశువులకు అవసరమైన మేతను ప్రభుత్వం ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలని, నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. కరువు పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని, రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే రైతులకు తక్షణ రుణ సౌకర్యం కల్పించి, తదుపరి సాగుకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి ప్రతి రైతు కూలీ కుటుంబానికి కనీసం 200 రోజుల పని కల్పించాలని, రోజుకు రూ.700 కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని చెరువులు, కుంటలకు నీటిని అందించేందుకు హంద్రీ--నీవా ద్వారా నీటిని మళ్లించి చెరువులను నింపాలని కోరారు. నీటి వనరులను అభివృద్ధి చేస్తే భూగర్భ జలాలు పెరిగి రైతులకు, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, రైతులు, రైతు కూలీలు, పశుపోషకుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేసి కరువు బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారా..? బుక్కపట్నంలో రేపే జాబ్ మేళా

### 10 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు..

### 10వ తరగతి నుంచి పీజీ వరకు అర్హత

### 18 నుంచి 35 ఏళ్ల యువతకు అవకాశం.. నేడు

### ఎస్ఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహణ



**బుక్కపట్నం,సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24న బుక్కపట్నంలోని ఎస్ఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరికృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో వివిధ రంగాలకు చెందిన 10 కంపెనీలు పాల్గొని అర్హత, నైపుణ్యాలు, ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల యువత ఈ జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యాలు, అనుభవం, ప్రతిభ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయా సంస్థలు ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా సంస్థల నిబంధనల మేరకు నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళా మంచి అవకాశమని అధికారులు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఎలాంటి అవకాశాన్ని కోల్పోకుండా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్, బయోడేటా, అనుభవ ధ్రువపత్రాలు తదితర అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు కోరారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి కళాశాలకు చేరుకుని ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగాలను పరిశీలించి సంస్థల ప్రతినిధులతో నేరుగా మాట్లాడే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కెరీర్‌కు మంచి బాట వేసుకోవాలని అధికారులు కోరారు.


## సిద్ధాపురంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన.. ప్రభుత్వ సేవలపై క్షేత్రస్థాయి తనిఖీ

### ఈ-పంట నుంచి విద్య, వైద్యం, పౌష్టికాహారం వరకు

### సమగ్ర పరిశీలన.. నిర్లక్ష్యంపై కలెక్టర్ హెచ్చరిక

**బుక్కపట్నం, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** బుక్కపట్నం మండలం సిద్ధాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా పర్యటించి ప్రభుత్వ శాఖల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, విలేజ్ క్లినిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కంద్రాలను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులను వివరాలు







అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పెండింగ్ పిటిషన్ల పరిష్కారం, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలను కాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు. రైతు సేవా కేంద్రంలో రైతులకు అందిస్తున్న విత్తనాలు, ఎరువుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని, ఈ-పంట నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విలేజ్ క్లినిక్‌ను పరిశీలించిన కలెక్టర్ వైద్య సేవలు, ఉచిత మందుల నిల్వలను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య సలహాలు అందించాలని, ల్యాబ్ పరీక్షల సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థుల చదువులు, పాఠశాల సౌకర్యాలపై ఆరా తీశారు. నాడు-నేడు పనుల పురోగతి, విద్యా కానుక పంపిణీ, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు, ఆరోగ్య పరిస్థితులు, పౌష్టికాహార పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ సచివాలయం ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆంధ్ర జననాడు
తెలుగు దినపత్రిక
బుధవారం 23 - 09 - 2026

# వెల్దుర్తిలో ఎంఎస్‌పీ ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు.

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీ.**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** వెల్దుర్తి మండల కేంద్రంలో ఎంఎస్‌పీ--ఎంఆర్‌పీఎస్ నూతన మండల కమిటీల నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఇన్‌చార్జిలు దుమ్ము వెంకటేశ్వర్లు, రెడ్డి పోగు విజయ్, మండల ఇన్‌చార్జి పాముల కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు రెడ్డి పోగు భాస్కర్ తదితరులు హాజరయ్యారు. ముందుగా పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అక్కడి నుంచి సమావేశ ప్రాంగణానికి ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా దుమ్ము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఐక్యంగా హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.





**ఎంఎస్‌పీ మండల కమిటీ:**

మండల అధ్యక్షుడిగా నాయకంటి సూర్యబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార ప్రతినిధిగా కృష్ణాపురం వెంకటరాముడు మాదిగ, అయ్యన్నను ఎంపిక చేశారు. ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ:**

మండల అధ్యక్షుడిగా రెడ్డి పోగు మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార ప్రతినిధిగా కే. మధుశేఖర్ మాదిగ, బస్తీపాడు ఎల్లా శేషును ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో సంస్థలను మరింత బలోపేతం చేసి సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు, జిల్లా, మండల నాయకులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి బదిలీపై RTI విచారణ కోరుతూ RDO కళావతి గారిని కలిసిన APCC రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు

**కదిరిసెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం కోటపల్లి పంచాయతీ పరిధిలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఒక సంస్థకు ప్రభుత్వ భూమిని బదిలీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభం కాలేదనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ APCC రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు కదిరి RDO శ్రీమతి కళావతి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ, కోటపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిని సంబంధిత సంస్థకు ఏ ప్రాతిపదికన, ఏ ఉత్తర్వుల ద్వారా, ఏ ప్రయోజనం కోసం బదిలీ చేశారనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. భూమి బదిలీకి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, కేటాయింపు నిబంధనలు, సంస్థ సమర్పించిన ప్రతిపాదనలు, భూమి వినియోగానికి విధించిన షరతులు తదితర అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరారు. భూమి బదిలీ జరిగి సుమారు ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోతే, ఆ భూమిని కేటాయించిన ఉద్దేశ్యం నెరవేరిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు పేర్కొన్నారు. సంబంధిత సంస్థ భూమిని కేటాయించిన సమయంలో ప్రభుత్వం విధించిన షరతులను పాటించిందా? నిర్ణీత గడువులో కార్యకలాపాలను ప్రారంభించిందా? భూమి ప్రస్తుతం ఏ విధంగా వినియోగంలో ఉంది? తదితర అంశాలపై సమగ్ర నివేదిక తీసుకోవాలని కోరారు. అలాగే అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, భూమి ప్రస్తుత స్థితిని నమోదు చేసి, సంస్థకు భూమి కేటాయింపుకు సంబంధించిన పూర్తి ఫైల్‌ను పరిశీలించాలని RDO గారిని కోరినట్లు తెలిపారు. ఈ అంశానికి



సంబంధించి తాను RTI ద్వారా సమాచారాన్ని కోరినట్లు, అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం మరింత స్పష్టత కోసం అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు ఆంజనేయులు తెలిపారు. RTI ద్వారా లభించిన సమాచారం మరియు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా మాత్రమే తదుపరి చర్యలు ఉండాలని, ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి కాబట్టి, దానిని ఏ సంస్థకు కేటాయించినా నిర్దేశించిన ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. కేటాయింపు నిబంధనలు అమలు కాకపోతే, చట్టపరంగా మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా RDO కళావతి గారికి సమర్పించిన వినతి పత్రంలో భూమి కేటాయింపు ఉత్తర్వులు, సంబంధిత ప్రభుత్వ అనుమతులు, సంస్థ కార్యకలాపాల ప్రస్తుత స్థితి, భూమి వినియోగం, కేటాయింపు షరతుల అమలు, క్షేత్రస్థాయి



పరిస్థితులు తదితర అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ప్రభుత్వ భూమి విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి. భూమి ఏ ఉద్దేశంతో కేటాయించబడిందో అదే ఉద్దేశంతో వినియోగిస్తున్నారా లేదా అన్నది అధికారిక రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా స్పష్టంగా తెలియాలి. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నాను" అని ఆంజనేయులు తెలిపారు.

## కరువు సమయంలోనూ కనికరం లేదా బాబుగారూ?

**కదిరి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని వైసీపీ నాయకులు పూల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటలు సాగు చేసిన రైతులు నష్టాల పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగునీటి కోసం రైతులు పెట్టుబడులు పెట్టి పంటలపై ఆశలు పెట్టుకున్నారని, అయితే వర్షాభావం కారణంగా ఆ ఆశలు ఆవిరయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు పశువులకు కూడా మేత, తాగునీటి సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. కరువు ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంటల పరిస్థితిపై సమగ్రంగా అంచనా వేసి అర్హత ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు మండలాల ప్రకటనతో రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం, పంట నష్టపరిహారం, ఇతర ఉపశమన చర్యలు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా మానవతా దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులు అప్పుల భారంతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించి, రైతులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. "కరువు పరిస్థితులు కనిపిస్తున్నా ప్రభుత్వం ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తోంది? కరువు మండలాలుగా ప్రకటించేందుకు ఆలోచన లేదా బాబుగారూ?" అని పూల శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. రైతులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## పోషకాహారం తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి".

**పుల్లగుమ్మిలో జాతీయ పోషణ మాసోత్సవం కార్యక్రమం.**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** తల్లులు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించేందుకు వెల్దుర్తి ప్రాజెక్టు రామళ్లకోట సెక్టార్ పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లుక్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లుల ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారుల తల్లులకు ఆహార వైవిధ్యం, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆరు రోజుల ఆహార మెనూ వివరాలను వివరించారు. అలాగే జాతీయ పోషణ మాసోత్సవం లక్ష్యాలు, ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన కల్పించడంతో పాటు ఏఎంసీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. చిన్నారులకు పోషకాహారం అందించడం, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో తల్లిదండ్రుల బాధ్యతపై చర్చించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఏ. శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు శిరీష, సులోచనమ్మ, ఆదిలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, గ్రామ పెద్దలు, తల్లులు పాల్గొన్నారు. తల్లులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తహసిల్దార్ కార్యాలయంలో పిజిఈఆర్‌ఎస్ పై విలేకరుల సమావేశం.

**గుత్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** గుత్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం పిజిఈఆర్‌ఎస్ పై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తసిల్దార్ సూర్యనారాయణ మాట్లాడుతూ గుత్తి మండల వ్యాప్తంగా పీజీఈఆర్‌ఎస్ కింద 82 ఫిర్యాదులు అందాయని వాటిలో 20 ఫిర్యాదులను పరిష్కరించామని మిగిలినవి త్వరలోనే తహసీల్దార్ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్యనారాయణ ఆర్ఐ హనుమాన్ ప్రసాద్ పాల్గొన్నారు



## రైతులకు సంపూర్ణ రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**రైతు పిల్లల చదువుకు ప్రభుత్వం అండగా నిలవాలి**



**గుంతకల్, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** గుంతకల్ పట్టణంలోనే స్థానిక మున్సిపల్ కార్యాలయం దగ్గర సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎం.ఎల్ డెమోక్రసీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమూహిక మూడు రోజులపాటు నిర్వహించిన దీక్షలకు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు సంపూర్ణమైనటువంటి మద్దతు తెలుపుతూ. గుంతకల్ నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరువ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా తక్షణమే ప్రకటించాలి. రైతులకు సంపూర్ణ రుణమాఫీను వెంటనే అమలు చేసి. అదేవిధంగా రైతుల కుటుంబాల పిల్లలకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. రైతు కుటుంబాల విద్యార్థులకు పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు ఉచిత విద్య మరియు అవసరమైన విద్యా సహాయాన్ని సకాలంలో అందించాలి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పిడి ఎస్ యు పి. అఖిల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వై. రాజకుమార్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్, గుంతకల్ పట్టణ ప్రధాన కార్యదర్శి తలారి సాయి, పట్టణ నాయకులు నవీన్, మోక్షిత్, రోహిత్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## కదిరి అటవీ శాఖలో ముగ్గురి సస్పెన్షన్

**నకిలీ సంతకాలతో అనుమతుల జారీపై ఆరోపణలు.. అక్రమంగా సంద్ర చెట్ల తరలింపుపై చర్యలు**



**కదిరి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** శ్రీ సత్యసాయి జిల్లా కదిరి అటవీ శాఖ పరిధిలో ముగ్గురు ఉద్యోగులపై జిల్లా అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. సంద్ర చెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్న అక్రమార్కుల పట్ల విధి నిర్వహణలో ఉదాసీనంగా వ్యవహరించారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. విధుల్లో నిర్లక్ష్యం వహించడం, అక్రమ చెట్ల నరికివేతను అడ్డుకోవడంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వంటి అంశాలను అధికారులు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. అటవీ ప్రాంతాల్లో సంద్ర చెట్లను అక్రమంగా నరికివేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న వ్యవహారంపై కొంతకాలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెట్ల నరికివేత, రవాణాకు సంబంధించిన అనుమతుల విషయంలోనూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా కొన్నిచోట్ల అధికారుల సంతకాలను నకిలీ చేసి అనుమతులు జారీ చేసినట్లు ఆరోపణలు రావడం అటవీ శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అంతర్గతంగా విచారణ చేపట్టినట్లు సమాచారం. విచారణలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు బయటపడటంతో ముగ్గురు ఉద్యోగులపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంలో మరికొందరు కీలక అధికారులు, సిబ్బంది పాత్రపైనా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఒకేసారి ముగ్గురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడటంతో కదిరి అటవీ శాఖలో కలకలం రేగింది. అక్రమ చెట్ల నరికివేత, రవాణా, అనుమతుల జారీకి సంబంధించిన వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిగితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. విచారణ నివేదిక ఆధారంగా మరికొందరు అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు అటవీ శాఖ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ డాక్టర్ అయూబ్ హుస్సేన్ .




**గుత్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** గుత్తి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను డీఈవో అయూబ్ హుస్సేన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి విద్యా విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి డీఈవో మాట్లాడుతూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుత్తి మండలం మరియు జిల్లా వ్యాప్తంగా పది ఫలితాలలో నూరు శాతం వచ్చేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. త్వరలోనే పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు ప్రణాళిక ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు రవి నాయక్, మనోహర్ లు పాల్గొన్నారు.

## గుత్తి కోట అభివృద్ధికి ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ కృషికి మరో అధికారిక ముందడుగు.





గుత్తి **సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** గుత్తి కోట సమగ్ర పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు ప్రతిపాదనపై భారత పురావస్తు సర్వేక్షణ (ఏ ఎస్ ఐ) నుంచి అధికారిక స్పందన రావడం అభినందించదగ్గ పరిణామం. అనంతపురం పార్లమెంట్ సభ్యులు వాల్మీకి అంబికా లక్ష్మీనారాయణ గుత్తి కోట అభివృద్ధి, పర్యాటక మౌలిక వసతులు మరియు చారిత్రక వారసత్వ పరిరక్షణ అంశాలను కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాల్లో భాగంగా సమగ్ర పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఇప్పటికే గుత్తి కోట అభివృద్ధిపై ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో కూడా అంశాన్ని ప్రస్తావించారు. 2025 ఫిబ్రవరి 3న లోక్‌సభలో గుత్తి కోట పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనను ప్రస్తావించినట్లు పార్లమెంట్ రికార్డులో ఉంది. అలాగే 2026లో గుత్తి కోట అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు సమకూర్చే అంశంపై ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ ప్రకటన చేసినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి.

**గుత్తి కోట సంరక్షణ సమితి అభినందనలు**

గుత్తి కోట చారిత్రక వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్న గౌరవ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి కి గుత్తి కోట సంరక్షణ సమితి తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**"గుత్తి కోట అభివృద్ధి -- మనందరి బాధ్యత"**

"పురాతన కట్టడాల సంరక్షణ మనందరి బాధ్యత" అని గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు హిస్టోరియన్ సి. విజయభాస్కర్ తెలియజేశారు.

## కారువును జాతీయ విపత్తుగా ప్రకటించి అనంతపురం జిల్లా రైతాంగాన్ని ప్రజలని ఆదుకోవాలి...

**మూడవ రోజు దీక్ష సీపీఐ,సీపీఎం,అఖిల భారత రైతు కూలీ సంఘం,పార్టీల ఆధ్వర్యంలో సామూహిక దీక్షలు**



**గుత్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని,గ్రామీణ ప్రాంత ప్రజలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గుత్తి,తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సామూహిక దీక్షలు మూడవ రోజు బుధవారం విజయవంతంగా కొనసాగాయి. సెప్టెంబర్ 21,22,23,తేదీలలో నిర్వహించిన ఈ సామూహిక దీక్షల్లో కరువు పరిస్థితుల కారణంగా రైతులు,వ్యవసాయ కూలీలు,గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పశువుల కోసం పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి. రైతుల అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలి. గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి హామీ పనులు విస్తృతంగా కల్పించాలి. గ్రామీణ ప్రాంత రైతులు,కూలీలకు కరువు పింఛన్లు అందించాలి. పంట నష్టం పరిహారం అందించడంతో పాటు పంట బీమాను అమలు చేయాలి. అవసరమైన ప్రతి గ్రామంలో ప్రజలకు ఉచితంగా తాగునీరు అందించాలి... గుత్తి మండలంలోని అన్ని చెరువులకు నీటిని అందించాలి కరువు ప్రాంతాల విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలి కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి.పై డిమాండ్లను పరిష్కరించాలని. డిప్యూటీ తాసిల్దార్ సూర్యనారాయణ గారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,సిపిఐ మండల కార్యదర్శి,రామదాసు, రైతు సంఘం నియోజకవర్గ, అధ్యక్షులు,వెంకటరాముడు, సిపిఎం నాయకులు,మల్లికార్జున, మహిళా సమైక్య నియోజకవర్గ కార్యదర్శి,మహమ్మదా,అఖిల భారత రైతు సంఘం నాయకులు,రామాంజనేయులు, ధనుంజయ,నజీర్,బెస్త శివకుమార్,సీనియర్ నాయకులు,టిఎం భాష, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## బీసీ సంక్షేమ సంఘం మండల యూత్ ప్రెసిడెంట్‌గా సొంపాలెం అఖిల్



**తనకల్లు, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండల బీసీ సంక్షేమ సంఘం యూత్ ప్రెసిడెంట్‌గా సొంపాలెం అఖిల్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు, రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ సూచనలతో ఈ నియామకం చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సొంపాలెం అఖిల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల యూత్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకల్లు మండలంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. బీసీ విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, యువతను సంఘటితం చేసి వారి హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆశయాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నియోజకవర్గ అధ్యక్షుడు మరాసి వేమనారాయణ, మండల అధ్యక్షుడు కనుకొండ నర్సింహులు, రాష్ట్ర నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలకు అఖిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు శిక్షణ.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**ఏడీఏ మోహన్ విజయ్ కుమార్.**





**వెల్దుర్తి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** గోవర్ధనగిరి, లక్ష్మీనగరం గ్రామాల్లో కపాస్ కాంతి పథకం కింద పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు శిక్షణ నిర్వహించారు. పత్తికొండ ఏడీఏ ఏ. మోహన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎకరాకు 10 లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గుర్తించాలని సూచించారు. గుడ్డి పూలు, పురుగు ఆశించిన కాయలను గుర్తించి తొలగించాలని తెలిపారు. తొలి దశలో ప్రొఫెనోఫాస్‌ను వేపనూనెతో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. గోవర్ధనగిరిలో పత్తి పంటను పరిశీలించగా పచ్చదోమ ఉనికిని గుర్తించారు. నివారణకు అసిటామిప్రిడ్ లేదా ఫ్లోనికామిడ్ లేదా అసిఫేట్‌ను వేపనూనెతో కలిపి పిచికారీ చేయాలని అధికారులు సూచించారు. ఈ-కేవైసీ తప్పనిసరి రైతులు సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేసుకుని తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని ఏడీఏ కోరారు. ఈ-కేవైసీ లేకపోతే పంటల బీమా ప్రయోజనం వర్తించదని తెలిపారు. రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. అక్బర్ బాషా, ఏఈఓ అజయ్ భార్గవ్, రైతు సేవా కేంద్రం సిబ్బంది మధు, జగదీష్, సునీత, బందే నవాజ్, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లకు ఐదు రోజుల పనిదినాలు ,

వారాంతంలో రెండు రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 నుంచి 30 వరకు నిరసన కార్యక్రమాలు

**కదిరి సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :**దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్ మరోసారి ముందుకు వస్తోంది. ప్రస్తుతం అనేక ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు వారానికి ఐదు రోజుల పనిదినాలతో శని, ఆదివారాల్లో సెలవులు కల్పిస్తున్నప్పటికీ, బ్యాంకింగ్ రంగంలో మాత్రం అన్ని వారాంతాల్లో రెండు రోజుల సెలవులు అందుబాటులో లేకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం బ్యాంకర్లకు సాధారణంగా రెండో, నాలుగో శనివారాలు సెలవులు ఉంటుండగా, మిగిలిన శనివారాల్లో విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో కుటుంబ సభ్యులతో సమయం గడపడం, వ్యక్తిగత పనులు పూర్తి చేసుకోవడం, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం, విశ్రాంతి తీసుకోవడం వంటి అంశాలకు తగిన సమయం లభించడం లేదని ఉద్యోగులు చెబుతున్నారు. ఐదు రోజుల పనివారాన్ని అమలు చేస్తే ఉద్యోగులకు వారాంతంలో రెండు రోజుల పూర్తి విశ్రాంతి లభిస్తుందని, తద్వారా పని–వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత మెరుగుపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. కుటుంబంతో గడపడానికి, ప్రయాణాలు చేయడానికి, ఆరోగ్యం మరియు వ్యాయామంపై దృష్టి పెట్టడానికి, వ్యక్తిగత అభిరుచులకు సమయం కేటాయించడానికి అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. మెరుగైన సేవలకు దోహదం బ్యాంకు ఉద్యోగులకు తగిన విశ్రాంతి లభిస్తే పనిలో ఉత్సాహం, ఏకాగ్రత, ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వినియోగదారులకు అందించే బ్యాంకింగ్ సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుందని పేర్కొంటున్నాయి. "బ్యాంకర్లు కూడా మనుషులే.. కుటుంబం, ఆరోగ్యం, వ్యక్తిగత జీవితం కోసం సమయం అవసరం. ఐదు రోజుల పనివారంతో ఉద్యోగులకు మెరుగైన పని–జీవిత సమతుల్యత లభించడంతో పాటు బ్యాంకింగ్ సేవల్లో మరింత ఉత్పాదకత సాధ్యమవుతుంది" అని ఉద్యోగులు పేర్కొంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగం కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, ఉద్యోగుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకుని వారానికి ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని వారు కోరుతున్నారు. ఉద్యోగుల ప్రయోజనాలతో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందేలా ఈ విధానంపై సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవుకు పరిహారం

అటవీక్షేత్రాధికారి ఏ ప్రసన్నజ్యోతి



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** పెద్దపులి దాడిలో ఆవులను కోల్పోయిన యజమానికి అటవీశాఖ పరిహారం అందించింది. యర్రగొండపాలెం అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో అటవీక్షేత్రాధికారి ఏ ప్రసన్నజ్యోతి కొలుకుల గ్రామానికి చెందిన ఒంటేరు వెంకటలక్ష్మమ్మకు రూ.25 వేల పరిహారాన్ని చెక్కు రూపంలో అందజేశారు.

### అడవులు..వన్యప్రాణులే జీవ మనుగడకు ఆధారం

అడవులు, వన్యప్రాణులు మానవ జీవనానికి ఎంతో దోహదపడతాయని ప్రసన్నజ్యోతి తెలిపారు. నాగార్జునసాగర్--శ్రీశైలం టైగర్ రిజర్వ్ దేశంలోని విస్తీర్ణంలో పెద్దదైన పులుల అభయారణ్యాల్లో ఒకటిగా ఉండటం విశేషమన్నారు.

### అటవీ సంపదను కాపాడాలి

అడవులకు నిప్పు పెట్టడం వల్ల వృక్షసంపదతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. అటవీ సంపదను భవిష్యత్ తరాలకు బహుమతిగా అందించాలని, దాని ద్వారా లభించే ఆరోగ్యకరమైన వాతావరణానికి మరే సంపదా సాటిరాదని తెలిపారు.ప్రస్తుతం ఉన్న 28 జిల్లాల్లో అటవీ సమతుల్యత సక్రమంగా ఉన్న మూడు జిల్లాల్లో మార్కాపురం జిల్లా ఉండటం గర్వకారణమని అన్నారు.కార్యక్రమంలో డీఆర్ఓ శివశంకర్, ఎఫ్‌బీఓ కృష్ణచైతన్యతో పాటు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# MLT కోర్సుకు గెస్ట్ ఫ్యాకల్టీ ఆహ్వానం




**కదిరి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :**కదిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ (MLT) కోర్సుకు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. MBBS, BAMS, BHMS, బీ.ఫార్మసీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత, ఇతర నిబంధనల మేరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు రూ.27 వేల గౌరవ వేతనం అందజేయనున్నట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో డెమో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. MLT కోర్సులో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ముగిసిన ఎంపీపీ పదవీకాలం...

ప్రత్యేక అధికారిగా డి. సురేష్.




**వెల్దుర్తి,సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం బుధవారంతో ముగియడంతో వెల్దుర్తి మండల ప్రజా పరిషత్‌కు ప్రత్యేక అధికారి నియామకం జరిగింది. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీ డి. సురేష్ గురువారం ఉదయం వెల్దుర్తి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఎంపీపీ పదవీకాలం పూర్తికావడంతో మండల పరిషత్‌కు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలను ఇకపై ప్రత్యేక అధికారి పర్యవేక్షించనున్నారు. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజల కోసం పనిచేస్తేనే గుర్తింపు

రాజకీయ ప్రస్థానంలో సామాజిక బాధ్యత తెలుసుకున్నా

ఐదేళ్ల పదవీకాలంలో అభివృద్ధికి కృషి

తండ్రి స్ఫూర్తితో ప్రజాసేవ , ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్





**యర్రగొండపాలెం సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** యర్రగొండపాలెంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన బుధవారం చిట్టచివరి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన ఐదేళ్ల రాజకీయ ప్రస్థానంలో పదవితో పాటు సామాజిక బాధ్యతను తెలుసుకున్నానని, మండల ప్రజలకు తనవంతుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్ తెలిపారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### తండ్రి స్ఫూర్తితో ప్రజాసేవ

ఈ సందర్భంగా కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ పదిమంది బాగుకోసం పాటుపడితే ప్రజల మనసుల్లో నిలిచిపోతామని, ప్రజలు తమను గుర్తుంచుకుంటారని తన తండ్రి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల కోసం పనిచేశానన్నారు. తన పదవీకాలంలో తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేశానని తెలిపారు.

### అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తాను ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా పరిషత్, ఎంపీ కోటా నుంచి వచ్చిన నిధులతో అన్ని గ్రామాల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా నిస్వార్థంగా సేవలందించానని తెలిపారు. మండలంలోని తోటి ఎంపీటీసీలు, అధికారులు పాలనలో అందించిన సహకారం మరువలేనిదన్నారు.

### అభివృద్ధికి సహకరించాలి

గత ఐదేళ్లుగా అధికారులు మండల అభివృద్ధికి పాటుపడిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ యర్రగొండపాలెం అభివృద్ధికి కృషి చేయాలని కిరణ్‌గౌడ్ కోరారు.

### ప్రజలకు అందుబాటులో ఉంటాం

జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ మాట్లాడుతూ.. మండల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, తమను ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేశామన్న సంతృప్తి ఉందన్నారు. ఇకముందు కూడా మండల ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

### ఘనంగా సన్మానం

అనంతరం వివిధ శాఖల అధికారులు ఎంపీపీ దొంత కిరణ్‌గౌడ్, జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బండారు శ్రీనివాసులు, ఏఓ నీరజ, ఏపీఎం శ్రీనివాసరావు, ఎంఈఓ మల్లు నాయక్, వీఆర్ఏ రవీంద్రారెడ్డి, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజ,పశు సంవర్ధక శాఖల అధికా రులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# చిత్రలేఖనం.. వక్తృత్వ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా పోటీలు

వికసిత్ భారత్--2047పై విద్యార్థులకు అవగాహన

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా విద్యార్థుల్లో ప్రజాసేవ, దేశ నిర్మాణం, అభివృద్ధి అంశాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం యర్రగొండపాలెంలోని నలంద హైస్కూల్‌లో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### వికసిత్ భారత్--2047పై పోటీలు

విద్యార్థుల్లో ప్రజాసేవా భావనను పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధి, 'వికసిత్ భారత్--2047' స్వప్నంపై అవగాహన కల్పించేలా పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓ--1, 2) ఆంజనేయులు, మల్లు నాయక్, సేవా సంకల్ప అభియాన్ కో-ఆర్డినేటర్లు వెన్నా శ్రీనివాసరెడ్డి, వెన్నా వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

### చిత్రలేఖనంలో విజేతలు

కేటగిరీ--1: ప్రథమ బహుమతి బి.తేజస్విని (8వ తరగతి), ద్వితీయ బహుమతి వై.కళ్యాణ్‌రాజ్ (7వ తరగతి), తృతీయ బహుమతి కె.ఈక్షిత్‌రెడ్డి (8వ తరగతి) సాధించారు. కేటగిరీ--2: ప్రథమ బహుమతి యు.వినీత (9వ తరగతి), ద్వితీయ బహుమతి వై.నిఖిల్‌రాజ్ (9వ తరగతి), తృతీయ బహుమతి ఏ.అక్షిత సాధించారు.

### వక్తృత్వంలోనూ ప్రతిభ

కేటగిరీ--1: ప్రథమ బహుమతి ఎస్.జాయ్ షారున్ (8వ తరగతి), ద్వితీయ బహుమతి వై.తనుశ్రీ (7వ తరగతి), తృతీయ బహుమతి ఆర్.భారతి (8వ తరగతి) పొందారు. కేటగిరీ--2: ప్రథమ బహుమతి కె.మహేష్ (10వ తరగతి), ద్వితీయ బహుమతి వై.బ్లెస్సి విశ్వాస్ (10వ తరగతి), తృతీయ బహుమతి జె.అస్మిత (9వ తరగతి) సాధించారు.

### విజేతలకు అభినందనలు

పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నలంద హైస్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపింది. విద్యార్థుల్లో సృజనాత్మకత, వక్తృత్వ నైపుణ్యాలను ప్రోత్సహించేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్. పార్థసారథి



**కదిరి, సెప్టెంబర్ 23 ఆంధ్ర జననాడు :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని కదిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. పార్థసారథి గారు పిలుపునిచ్చారు. కదిరి పట్టణంలో రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడు శ్రీ పీట్ల రామకృష్ణ గారి ఆధ్వర్యంలో బుధవారం విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కదిరి పట్టణంలోని 44 వార్డులకు సంబంధించిన వార్డు ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, BLA-2లు, పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎం.ఎస్. పార్థసారథి గారు పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతి వార్డులో పార్టీ



బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తలుపుల గంగాధర్, హాస్పిటల్ బోర్డు డైరెక్టర్ సామల కేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ షేక్ సమీవుల్లా, బీజేపీ జిల్లా కార్యదర్శి కొత్త రమేష్ బాబు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి అమ్మ, బీజేపీ నాయకులు అశోక్, జట్టి ఆంజనేయులు, హరినాథ్ నాయుడు, ఆవుల శంకర, మార్కండేయ, లక్ష్మీనారాయణ, వెంకటాచలపతి, సూరి, జయరాజ్, రమణ, రామాంజులు, శ్రావణ్, భరత్, పవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణకు సునీల్ భన్సల్- ఏపీకి అరవింద్ భదౌరియా రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్ లను ప్రకటించిన బీజేపీ

హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు ఇన్‌ఛార్జిగా స్మృతి ఇరానీ- 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఆదేశాలు



భారతీయ జనతా పార్టీ  జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో–ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జ్?గా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జ్?గా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బంగాల్ బాధ్యతలను కూడా సునీల్ భన్సల్‌కు అప్పగించారు. అనిల్ బలూని బీజేపీ కమ్యూనికేషన్ సెల్ కో–ఆర్డినేటర్‌గా, ఆశిష్ అగర్వాల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన ఈ నియామకాలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయి అని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. దేశ రాజధాని దిల్లీకి వినయ్ సహస్రబుద్ధేను ఇన్‌ఛార్జిగా నియమించారు. సీనియర్ బీజేపీ నేత వినయ్ సహస్రబుద్ధే దిల్లీకి ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించనుండగా, జమ్‌యాంగ్ సెరింగ్ నామ్‌గ్యాల్, దర్శన జర్దోష్ సహ–ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటారు. హరియాణా, ఛత్తీస్‌గఢ్‌లకు స్మృతి ఇరానీ ఇన్‌ఛార్జ్?గా వ్యవహరించనున్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి ఒడిశా ఇన్‌ఛార్జ్?గా బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్‌కు తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

### ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్?

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపైన బీజేపీ దృష్టి సారించారు. ఈ మేరకు బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను ఉత్తరప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. జగదీష్ పటేల్, మేధా కులకర్ణి, ప్రదీప్ వర్మ, ఆనంద్ ఓజా సహ–ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తారు. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న మరో రాష్ట్రమైన గుజరాత్‌కు రాజ్యసభ ఎంపీ తరుణ్ చుగ్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. పంజాబ్‌తో పాటు జమ్మూ కాశ్మీర్‌కు సతీష్ పూనియాను ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. దిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, రాజ్యసభ ఎంపీ అల్కా గుర్జార్‌లను సహ–ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. అటు ఎన్నికలు జరిగే మణిపూర్ బాధ్యతలను అసోంకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజీవ్ రాయ్‌కు అప్పగించారు. కేంద్ర మాజీ మంత్రి భారతీ ప్రవీణ్ పవార్‌కు గోవా బాధ్యతలు అప్పగించారు. బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంతి జై పాండాను మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, అమిత్ మాలవీయ, సదానంద షెట్ తనవాడే, కమల్‌జీత్ సెహ్రావత్ సహ–ఇన్‌ఛార్జ్‌లుగా నియమితులయ్యారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీకి హరియాణ, ఛత్తీస్‌గఢ్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించగా, మరో జాతీయ ప్రధాన కార్యదర్శి హరీష్ ద్వివేది బిహార్, కర్ణాటక రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. జాతీయ కార్యదర్శి స్వదేశ్ సింగ్ సహ–ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేబ్‌ను మధ్యప్రదేశ్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

### కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను ఇటీవలె ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని నియమించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, సతీశ్ పూనియా, గజేంద్ర పటేల్, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా,

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

### ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

### కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

### బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

### వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

### రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

### మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

### ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి





మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.



# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృథా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# లాభాల్లో స్టాక్ మార్కెట్..క్రూడ్ ధరల పతనంతో మార్కెట్‌కు బూస్ట్.. మెటల్ షేర్లలో జోరు

బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో భారత స్టాక్ మార్కెట్లు లాభాలతో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ 233 పాయింట్లు పెరిగి 74,762 వద్ద ట్రేడ్ అవుతుండగా నిఫ్టీ 50 23,391 వద్ద ట్రేడయ్యింది. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హిండాల్కో ఇండస్ట్రీస్ షేర్లు లాభాలకు నేతృత్వం వహించాయి. రంగాల సూచీలలో, లోహాల రంగం అత్యంత బలంగా ఉండగా, ఐటీ రంగం ఒత్తిడిలో ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలు, ముడి చమురు ధరలు దిగిరావడంతో భారత స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. ఆసియా మార్కెట్ల సానుకూల సంకేతాలు, అమెరికా బాండ్ ఈల్డ్స్‌లో క్షీణత, వాల్ స్ట్రీట్‌లో టెక్నాలజీ స్టాక్స్ సాధించిన రికార్డు లాభాలు భారతీయ ఇన్వెస్టర్లలో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ ధర కీలకమైన బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు కంటే దిగువకు పడిపోవడం భారత ఆర్థిక వ్యవస్థకు, కార్పొరేట్ కంపెనీల ఆదాయాల వృద్ధికి పెద్ద ఊరటగా మారింది. దేశీయంగా ద్రవ్యోల్బణ భయాలు తగ్గి, కంపాటబుల్ దిగుమతి బిల్లుల అంచనాలు పెరగడంతో రూపాయి విలువ స్థిరపడటానికి ఇది ఎంతో దోహదపడుతుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ అనూహ్య ర్యాలీ వెనుక ప్రధానంగా మూడు బలమైన అంతర్జాతీయ కారకాలు పనిచేశాయి. మొదటిది ఆసియా స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరవ ట్రేడింగ్ రోజు కూడా లాభాల్లో పయనించడం. గ్లోబల్ సెమీకండక్టర్ మరియు టెక్నాలజీ షేర్లలో భారీగా చోటుచేసుకున్న కొనుగోళ్లు ఆసియా విపణులకు బలమైన మద్దతుగా నిలిచాయి. రెండవ అతిపెద్ద కారణం, గ్లోబల్ ఆయిల్ మార్కెట్లలో ఉద్రిక్తతలు సడలిపోవడం. అంతర్జాతీయంగా బ్రెంట్ ముడి చమురు ధర 0.07 శాతం తగ్గి బ్యారెల్‌కు 99.18 డాలర్లకు చేరగా, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఫ్యూచర్స్ 0.39 శాతం పడిపోయి బ్యారెల్‌కు 90.17 డాలర్ల వద్దకు పడిపోయింది. డ్రోన్ దాడుల వల్ల మూతపడిన కీలకమైన ఈస్ట్-వెస్ట్ చమురు పైప్‌లైన్ ద్వారా సౌదీ అరేబియా సరఫరాలను పునరుద్ధరించడం మరియు అమెరికా-ఇరాన్ సంక్షోభానికి దౌత్యపరమైన ముగింపు లభిస్తుందనే వార్తలు చమురు నిల్వల కొరత భయాలను పటాపంచలు చేశాయి. స్టాక్



మార్కెట్ ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. ఈ రోజు షేర్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి.. కారణం ఏంటంటే.. మూడవ కారణం.. యుఎస్ వాల్ స్ట్రీట్‌లో నాస్‌డాక్ సూచీ వరుసగా రెండవ సెషన్‌లోనూ ఆల్‌టైమ్ నూతన రికార్డును నెలకొల్పడం. అమెరికా మార్కెట్లు మిశ్రమ ధోరణితో ముగిసినప్పటికీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సెమీకండక్టర్ రంగానికి చెందిన మైక్రాన్ టెక్నాలజీ వంటి కంపెనీల షేర్లు విపరీతంగా పుంజుకున్నాయి. గ్లోబల్ లెవెల్లో ఏఐ విప్లవం కొనసాగుతుండటంతో టెక్ రంగానికి డిమాండ్ నిలకడగా ఉంది. దీనికి తోడు యుఎస్ 10-ఇయర్స్ బాండ్ ఈల్డ్స్ గణనీయంగా తగ్గడం వల్ల ఈక్విటీ స్టాక్స్‌పై ఇన్వెస్టర్ల ఆకర్షణ మరింత పెరిగింది. ఈ బలం భారతీయ ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ తయారీ స్టాక్‌లపై సానుకూల ప్రభావాన్ని చూపి సెంటిమెంట్‌ను బలోపేతం చేసింది.

దీనికి అదనంగా, అమెరికా - చైనాల మధ్య జరగబోయే అత్యున్నత స్థాయి దౌత్య సమావేశంపై కూడా ప్రపంచ పెట్టుబడిదారులు అమితాసక్తితో ఉన్నారు. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ యుఎస్ పర్యటన సందర్భంగా ట్రేడ్ సుంకాలు, ఏఐ సాంకేతికతపై ఆంక్షలు మరియు అరుదైన ఖనిజాల సరఫరాపై సానుకూల నిర్ణయాలు వెలువడతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ భేటీకి ప్రముఖ టెక్ దిగ్గజాలు ఎలాన్ మస్క్, సుందర్ పిచాయ్, టిమ్ కుక్ హాజరవుతుండటం గ్లోబల్ ట్రేడ్‌లో నూతన ఆశలు రేకెత్తిస్తోంది. భారత స్టాక్ మార్కెట్లో ముడి చమురు ఆధారిత పరిశ్రమలైన పెయింట్స్, టైర్లు, ఏవియేషన్ మరియు కెమికల్స్ స్టాక్స్ లాభాలను చవిచూడటంతో సూచీలు రోజువారీ కనిష్ట స్థాయిల నుండి సురక్షితంగా కోలుకుని బలమైన శ్రేణిలో ట్రేడ్ అవుతున్నాయి.

# అక్టోబర్ నుంచి కొత్త పింఛన్లు.. కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి..!



పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నుంచి కొత్త పెన్షన్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. దసరా పండుగకు ముందే లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త పెన్షన్ల అమలుకు సంబంధించిన ప్రక్రియ అధికారులు వేగవంతం చేశారు. పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. రాబోయే అక్టోబర్ నెల నుంచి అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రక్రియ అధికారికంగా ప్రారంభించాలని సీతక్క అధికారులకు స్పష్టం చేశారు. పండుగ సమయానికి ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశంతో దసరా పండుగకు ముందే కొత్త పెన్షన్లు అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేశారు. వెరిఫికేషన్ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ఉండేందుకు, అవసరమైతే క్షేత్రస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మొత్తం ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూసే బాధ్యతను సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు అప్పగిస్తూ మంత్రి తగు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు ఎలివేటెడ్ కారిడార్..! దరఖాస్తు చేసుకున్న వారిలో పూర్తి స్థాయిలో అర్హత కలిగిన ఒంటరి మహిళలు, వితంతువులకు ఈ పథకం కింద ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పెన్షన్లు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిజమైన అర్హులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం, మంత్రుల ఆదేశాల మేరకు యంత్రాంగం దసరా నాటికి కొత్త పెన్షన్ల పంపిణీని పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా పింఛను అందేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే అధికారులు పలు జిల్లాల్లో వేరిఫికేషన్ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి మొత్తం 5,98,193 దరఖాస్తులు వచ్చాయి. హైదరాబాద్ జిల్లా నుంచి 46,540 అప్లికేషన్లు రాగా, అత్యల్పంగా గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లా నుంచి కేవలం 4,818 దరఖాస్తులు వచ్చాయి. విభాగాల వారీగా పరిశీలిస్తే, వితంతు పెన్షన్ల కోసమే గరిష్టంగా 3.31 లక్షల మంది పేద మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందిం చబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# రూ.84 నుంచి రూ.2,245 చేరిన మల్టీబ్యాగర్ స్టాక్.. అదీ ఆరేళ్లలోనే..!

మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ గత ఆరేళ్లలో 2,572.6 శాతం మల్టీబ్యాగర్ రిటర్న్ ఇచ్చింది. రక్షణ రంగ షిప్‌బిల్డర్ సంస్థ, లిస్టెడ్ పబ్లిక్-సెక్టార్ కంపెనీలలో అత్యంత ప్రముఖ సంపద సృష్టికర్తలలో ఒకటిగా రికార్డ్ క్రియేట్ చేసింది. మీరు 2020లో ఒక్కో మజగావ్ షేరును రూ. 84 చొప్పున రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ పెట్టుబడి రూ. 26.7 లక్షలు చేరి ఉండేది. కానీ ఈ స్టాక్ ప్రయాణం నిరంతరాయంగా సాగలేదని గుర్తుంచుకోవాలి. సెప్టెంబర్ 18, 2026 నాటికి రూ. 2,245 వద్ద ఉన్న ఈ స్టాక్ గత ఏడాది కాలంలో దాదాపు 24.3% పడిపోయింది. ఈ పతనం ఉన్నప్పటికీ ఈ షిప్‌బిల్డింగ్ స్టాక్ మల్టీబ్యాగర్‌గా నిలిచింది. మజగావ్ డాక్ ఏకీకృత లాభం ఖీ21లో రూ. 513.86 కోట్ల నుంచి 26లో రూ. 2,578.36 కోట్లకు పెరిగింది. ఇందులో గోవా షిప్‌యార్డ్, కొలంబో డాక్‌యార్డ్ వాటా కూడా ఉంది. మొత్తం ఏకీకృత లాభంలో వీణా వాటా రూ. 2,430.31 కోట్లు. ఈ వృద్ధితో పాటు కంపెనీ ఆర్థిక స్థితి కూడా బలపడింది. 21లో రూ. 4,047.8 కోట్లుగా ఉన్న కార్యకలాపాల ద్వారా 26 ఆదాయం, ఏకీకృత ప్రాతిపదికన రూ. 13,006 కోట్లకు పెరిగింది. కేవలం ఒకే కాంట్రాక్టుపై కాకుండా పెద్ద నావికాదళ కార్యక్రమాలను పూర్తి చేయడం ద్వారా ఈ ఆదాయ విస్తరణ సాధ్యమైందని నిపుణులు చెబుతున్నారు. మజగావ్ డాక్ నాలుగు ప్రాజెక్ట్ 15దీ డిస్ట్రాయర్‌లను వాటి ఒప్పంద గడువు కంటే ముందే పూర్తి చేసింది. నష్టాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్.. కొంపలు ముంచుతున్న ఐటీ స్టాక్స్‌తో పాటు గ్లోబల్ ఆందోళనలు.. డిసెంబర్ 2024, ఏప్రిల్ 2026 మధ్య నాలుగు ప్రాజెక్ట్ 17ూ స్టెల్త్ ఫ్రిగేట్‌లను కూడా అందించింది. ప్రాజెక్టులు వివిధ నిర్మాణం, డెలివరీ మైలురాళ్ల ద్వారా పురోగమిస్తున్నప్పుడు నౌకా నిర్మాణ ఆదాయాలు వచ్చాయి. మార్చి 31, 2026 నాటికి, కంపెనీ వద్ద రక్షణ యుద్ధనౌకలు, జలాంతర్గాములు, కోస్ట్ గార్డ్ నౌకలు, ఆఫ్‌షోర్ జ్యూజ, వాణిజ్య నౌకలతో సహా రూ. 20,535 కోట్ల విలువైన ఆర్డర్ బుక్ ఉంది. ఆ ఆర్థిక సంవత్సరానికి ఆర్డర్ల మొత్తం వార్షిక రాబడికి దాదాపుగా 1.6 రెట్లకు చేరింది. జూన్ 30, 2026 నాటికి త్రైమాసికంలో ప్రాజెక్టుల అమలును ప్రతిబింబిస్తూ బ్యాలెన్స్ ఆర్డర్ బుక్ రూ. 18,218 కోట్లుగా నిలిచింది. ఈ పోర్ట్‌ఫోలియోలో ప్రాజెక్ట్



17 ఫ్రిగేట్లు, ప్రాజెక్ట్ 15దీ డిస్ట్రాయర్లు, కల్వరి-క్లాస్ జలాంతర్గాములు, కోస్ట్ గార్డ్ నౌకలు, ఆఫ్‌షోర్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వ్యాపారం తన సాంప్రదాయ నావికాదళ కార్యక్రమాలకు అతీతంగా ఇతర రంగాలలోకి కూడా విస్తరిస్తోంది. మజగావ్ డాక్, డెన్మార్క్‌కు చెందిన నావి మర్చంట్స్ కోసం ఆరు 7,500 ఇఔ హైబ్రిడ్-పవర్డ్ నౌకలకు రూ. 715 కోట్ల విలువైన ఎగుమతి ఆర్డర్లను కూడా దక్కించుకుంది. అంతే కాదు షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి దేశంలోనే మొట్టమొదటి మెథనాల్ డ్యూయల్-ఫ్యూయల్ డీజిల్-ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫామ్ సప్లై వెసెల్ కోసం ఐ39 మిలియన్ల కాంట్రాక్టును కూడా చేజిక్కించుకుంది. కొలంబో డాక్‌యార్డ్‌లో 51% వాటాను కంపెనీ కొనుగోలు చేయడం ఒక అంతర్జాతీయ విస్తరణ కూడా కొనసాగిస్తోంది. కాగా స్వాన్ డిఫెన్స్ అండ్ హెవీ ఇండస్ట్రీస్‌తో దాని ఒప్పందం చేస్తుంది. మజగావ్ డాక్‌కు మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌మిషన్ కో. లిమిటెడ్ నుండి రూ. 117.99 కోట్ల తాజా ఆర్డర్ లభించింది. రక్షణ రంగ నౌకా నిర్మాణ రంగంతో దగ్గరి సంబంధం ఉన్న మల్టీబ్యాగర్ రన్‌ను సాధించిన ఈ కంపెనీకి, ఇప్పుడు అసలు కథ ఏమిటంటే, కొత్త వాణిజ్య, ఎగుమతి, ఆఫ్‌షోర్, ఇంజనీరింగ్ అవకాశాలు క్రమంగా వ్యాపారాన్ని విస్తరిస్తున్నప్పుడు, బలమైన అమలును కొనసాగించగలదా లేదా అనేది ముఖ్యం. చివరి గంటలో కొనుగోళ్ల సునామి.. లాభాల్లో ముగిసిన భారతీయ స్టాక్ మార్కెట్లు.. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. పరిగణించండి.

# రూ. 2,700 క్యాన్సర్ మందును రూ. 27 వేలకు అమ్ముతారా



## సుప్రీంకోర్టు ఆగ్రహం

ఔషధాల తయారీ ధరకూ, వాటిపై ముద్రించే గరిష్ట చిల్లర ధరకు (ఎంఆర్‌పీ) మధ్య పది రెట్ల వరకు వ్యత్యాసం ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తయారీదారులు కేవలం రూ. 2,700కు అమ్మే క్యాన్సర్ మందుపై రిటైలర్లు రూ. 27 వేల ఎంఆర్‌పీ ముద్రించి విక్రయించడాన్ని 'పట్టపగలే దోపిడీ'గా అభివర్ణించింది. మందుల ధరల నియంత్రణ, జనరిక్ మందులు, వైద్య పరికరాలపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ మెహతా మాట్లాడుతూ.. "కొన్ని అత్యవసర క్యాన్సర్ మందుల ఎంఆర్‌పీ రూ.27,000 ఉంటే, రిటైలర్‌కు అమ్మే ధర (పీటీఆర్) రూ.2,700గా ఉంది. ఇది కచ్చితంగా పట్టపగలే దోపిడీ. తయారీదారు నుంచి రిటైలర్‌కు పదింతలు తక్కువ ధరకు వచ్చే మందును రోగికి ఇంత అధిక ధరకు ఎలా అమ్ముతారు?" అని ప్రశ్నించారు. ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పటికీ ధరలను నియంత్రించాల్సిన అధికారులు మౌనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోందని, దానికి కారణాలు తాము చెప్పాల్సిన అవసరం లేదని ధర్మాసనం చురక అంటించింది. పిటిషనర్లలో ఒకరైన కిషన్ చంద్ జైన్ వాదనలు వినిపిస్తూ, నియంత్రిత జాబితాలో లేని మందుల ప్రారంభ ధరను నిర్ణయించేందుకు ఎలాంటి సమర్థమైన యంత్రాంగం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. "ఒక కంపెనీ కొత్త మందును మార్కెట్లోకి తెస్తే, దాని ధరను రూపాయిగా లేదా వెయ్యి రూపాయలుగా అయినా నిర్ణయించుకోవచ్చు. దానిని నియంత్రించే వ్యవస్థ లేదు" అని ఆయన వివరించారు. కొన్ని మందుల ఎంఆర్‌పీ రూ.73 ఉంటే, రిటైలర్ ధర రూ. 22.75 మాత్రమేనని చెబుతూ కోర్టుకు కొన్ని ఆధారాలు సమర్పించారు. ఈ విచారణలో కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు. ఈ కేసును తాము వ్యతిరేకంగా చూడటం లేదని, ప్రస్తుత వ్యవస్థలో మెరుగుపరచాల్సిన అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలయన్స్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ, అధిక ధరలకు తయారీదారులు బాధ్యులు కాదని, రిటైలర్లే ఎక్కువ లాభాలు పొందుతున్నారని అన్నారు. అయితే, సిబల్ వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. మందులపై ఎంఆర్‌పీని ముద్రించేది తయారీదారులే అయినప్పుడు, వారెలా బాధ్యులు కారని ప్రశ్నించింది. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. ఆ రోజు కేంద్ర ప్రభుత్వం, కపిల్ సిబల్ తమ వాదనలు వినిపించనున్నారు.

# 200 విజయాలు.. టీ20 చరిత్రలో భారత్ సరికొత్త సంచలనం!

టీ20ల్లో 200 విజయాలు సాధించిన తొలి జట్టుగా భారత్

భారత్ ఖాతాలో మొత్తం 291 టీ20 విజయాల్లో 200 గెలుపులు

పాకిస్థాన్ 176 విజయాలతో రెండో స్థానం సోమర్సెట్ 174 విజయాలతో మూడో స్థానం

లాంకషైర్, ముంబయి ఇండియన్స్‌కు 166 విజయాలు




టీ20 క్రికెట్‌లో టీమిండియా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ ఫార్మాట్‌లో 200 విజయాలు సాధించిన తొలి జట్టుగా నిలిచింది. జపాన్‌పై రెండు పరుగుల తేడాతో గెలిచిన మ్యాచ్‌తో భారత్ ఈ అరుదైన ఘనత అందుకుంది. ఈ క్రమంలో పాకిస్థాన్ సహా మిగతా జట్లను వెనక్కి నెట్టింది. టీ20ల్లో అత్యధిక విజయాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. 2006 నుంచి ఇప్పటివరకు 291 మ్యాచ్‌లు ఆడిన భారత్ 200 విజయాలు సాధించింది. 81 మ్యాచ్‌ల్లో ఓడింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. మరో 9 మ్యాచ్‌ల్లో ఫలితం రాలేదు. పాకిస్థాన్ 176 విజయాలతో రెండో స్థానంలో ఉంది. ఆ జట్టు 2005 నుంచి 303 టీ20లు ఆడింది. ఇంగ్లాండ్ కౌంటీ జట్లలో సోమర్సెట్ 174 విజయాలతో మూడో స్థానంలో ఉంది. లాంకషైర్ 166 విజయాలతో నాలుగో స్థానంలో ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక విజయాలు సాధించిన జట్లలో ముంబయి ఇండియన్స్ 166 విజయాలతో లాంకషైర్‌తో సమంగా ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ 163 విజయాలతో ఆ తర్వాతి స్థానంలో ఉంది. సర్రే కూడా 163 విజయాలతో చెన్నైతో సమానంగా ఉంది. టీ20ల్లో 200 విజయాలు సాధించడం భారత్ ఆధిపత్యాన్ని చాటే అరుదైన మైలురాయిగా నిలిచింది. అంతర్జాతీయ జట్లలో భారత్, పాకిస్థాన్ మధ్య విజయాల తేడా కూడా ఇప్పుడు భారీగా ఉంది. పాక్ కంటే భారత్ 24 విజయాలు ఎక్కువగా సాధించింది. ఈ రికార్డు అందుకున్న మ్యాచ్‌లో మాత్రం భారత్‌కు గట్టి పరీక్ష ఎదురైంది. వర్షం కారణంగా ఆటను ఐదు ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 32/4 పరుగులు చేసింది. అనంతరం జపాన్ 30/3 పరుగులకే పరిమితమైంది. దీంతో భారత్ రెండు పరుగులతో గెలిచి గట్టెక్కింది. అయితే ఈ స్వల్ప విజయం టీ20 చరిత్రలో మాత్రం భారీ రికార్డును అందించింది.

# చెన్నై 'టై'డ్ టెస్ట్‌కు 40 ఏళ్లు.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అద్వితీయ ఘట్టం

1986లో చెన్నై వేదికగా అరుదైన మ్యాచ్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇది రెండో టై

ఆఖరి బంతికి స్కోర్లు సమం కావడంతో ఉత్కంఠభరిత ముగింపు

డీన్ జోన్స్ వీరోచిత డబుల్ సెంచరీతో చిరస్మరణీయం



క్రికెట్ చరిత్రలో కొన్ని మ్యాచ్‌లు మాత్రమే చిరకాలం గుర్తు ండిపోతాయి. అలా ంటి అరుదైన, అద్వితీయమైన ఘ ట్టానికి నేటితో సరిగ్గా 40 ఏళ్లు పూర్తయ్యాయి. 1986లో చెన్నై (అప్పటి మద్రాస్) వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టెస్ట్ మ్యాచ్ 'టై'గా ముగిసింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం అప్పటికి అది కేవలం రెండోసారి కావడం విశేషం. 1986 సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు చెన్నైలోని ఎం.ఎ. చిదంబరం స్టేడియంలో ఈ మ్యాచ్ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా, డీన్ జోన్స్ (210), డేవిడ్ బూన్ (122), కెప్టెన్ అలన్ బోర్డర్ (106) సెంచరీలతో 7 వికెట్లకు 574 పరుగుల భారీ స్కోరు వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. అనంతరం భారత్.. కెప్టెన్ కపిల్ దేవ్ (119) వీరోచిత శతకంతో 397 పరుగులు చేసి ఫాలో-ఆన్ గండం నుంచి గట్టెక్కింది. రెండో ఇన్నింగ్స్‌ను 170/5 వద్ద డిక్లేర్ చేసిన ఆసీస్.. భారత్ ముందు 348 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచింది. సునీల్ గవాస్కర్ (90) పరుగులతో రాణించడంతో భారత్ విజయానికి చేరువగా వచ్చింది. మ్యాచ్ ఉత్కంఠభరితమైన చివరి ఓవర్‌కు చేరింది. గ్రెగ్ మాథ్యూస్ బౌలింగ్‌లో చివరి వికెట్‌గా ఉన్న మనీందర్ సింగ్‌ను అంపైర్ వి. విక్రమరాజు ఎల్బీడబ్ల్యూగా ప్రకటించడంతో భారత ఇన్నింగ్స్ 347 పరుగుల వద్ద ముగిసింది. దీంతో స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ 'టై'గా ముగిసింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇది రెండో టై మ్యాచ్ మాత్రమే. 1960లో ఆస్ట్రేలియా-వెస్టిండీస్ మధ్య తొలి టై మ్యాచ్ నమోదు కాగా, ఆ తర్వాత టైగా ముగిసిన ఇది రెండో మ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్ జరిగి 40 ఏళ్లు గడిచినా, 1,500 పైగా టెస్టులు జరిగినా మరో టై మ్యాచ్ నమోదు కాలేదు. అంతేకాకుండా, 40 డిగ్రీల భరించలేని వేడిలో అనారోగ్యంతో పోరాడుతూ డీన్ జోన్స్ సాధించిన 210 పరుగులు ఈ మ్యాచ్‌ను మరింత చిరస్మరణీయం చేశాయి. ఈ చారిత్రక మ్యాచ్‌కు 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, క్రికెట్ అభిమానులు ఆ మరపురాని క్షణాలను మరోసారి గుర్తు చేసుకుంటున్నారు.

# వారంలోనే సీన్ రివర్స్.. సెంచరీ హీరో అభిషేక్ శర్మ ఖాతాలో చెత్త రికార్డు

జపాన్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్ అయిన అభిషేక్ శర్మ

ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 10 సార్లు డకౌట్ అయిన తొలి ఆటగాడిగా చెత్త రికార్డు

ఈ విషయంలో రషీద్ ఖాన్, షాదాబ్ ఖాన్‌లను అధిగమించిన భారత ఓపెనర్

కొన్ని రోజుల క్రితమే ఆఫ్ఘన్‌పై అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన అభిషేక్

30 బంతుల్లోనే శతకం బాది రోహిత్ శర్మ రికార్డును బద్దలు కొట్టిన వైనం




టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మకు ఒకే వారంలో రెండు విభిన్నమైన అనుభవాలు ఎదురయ్యాయి. కొన్ని రోజుల క్రితం రికార్డుల మోత మోగించి, సెంచరీతో హీరోగా మారిన అతను, తాజాగా ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. జపాన్‌తో నిన్న జరిగిన ఏకైక టీ20 మ్యాచ్‌లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగి, ఒకే క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాడిగా నిలిచాడు. జపాన్‌లోని సానోలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఆల్‌రౌండర్ చార్లీ హరా-హింజే బౌలింగ్‌లో అభిషేక్ శర్మ తాను ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. ఈ గోల్డెన్ డక్‌తో 2026 క్యాలెండర్ సంవత్సరంలో అభిషేక్ డకౌట్ల సంఖ్య 10కి చేరింది. దీంతో టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే ఏడాదిలో 10 సార్లు డకౌట్ అయిన తొలి ఆటగాడిగా ఓ అవాంఛిత రికార్డును నమోదు చేశాడు. గతంలో ఈ రికార్డు ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ (2019లో 9 డకౌట్లు), పాకిస్థాన్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ (2024లో 9 డకౌట్లు) పేరిట ఉండేది. ఇప్పుడు వారిని అభిషేక్ అధిగమించాడు. ఆసక్తికరంగా కేవలం వారం రోజుల క్రితమే అభిషేక్ శర్మ తన బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడో టీ20లో అతను విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 30 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, టీ20ల్లో అత్యంత వేగంగా శతకం బాదిన భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో 2017లో శ్రీలంకపై 35 బంతుల్లో సెంచరీ సాధించిన రోహిత్ శర్మ గత రికార్డును అధిగమించాడు.

ఆంధ్ర జనవాడు
తెలుగు దినపత్రిక
గురువారం 24 - 09 - 2026

# ఏడాదిగా సోషల్ మీడియాకు దూరంగా ఐశ్వర్య లక్ష్మి



## వాటితో విసిగిపోయానంటూ కామెంట్..!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా సినీ తారలు తమ సినిమాల ప్రచారం, వ్యక్తిగత విషయాలు, అభిమానులతో అనుసంధానం కోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. అయితే ఐశ్వర్య లక్ష్మి మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. తాజాగా తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ఆమె వెల్లడించారు.సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. మొదట కొంతకాలం మాత్రమే సామాజిక మాధ్యమాలకు విరామం తీసుకుని, ఆ తర్వాత మళ్లీ తిరిగి రావాలని భావించానని చెప్పారు. అయితే కాలం గడిచే కొద్దీ సోషల్ మీడియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించిన తర్వాత తిరిగి రావాలనే ఆలోచనను విరమించుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఏఐ ఆధారిత కంటెంట్ విపరీతంగా పెరగడం, దాన్ని ఉపయోగించి కొందరు చేస్తున్న అసభ్యకరమైన ఎడిటింగ్ తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో ఇలాంటి కంటెంట్ పెరుగుతుండటం తనకు నచ్చలేదని, చివరకు మానసిక ప్రశాంతత కోసం పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఉన్న సమయంలో కామెంట్లు, పర్సనల్ మెసేజెస్ తాను చదివేదాన్నని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. అయితే వాటిని పదేపదే చదవడం వల్ల తనపై ప్రతికూల ప్రభావం పడేదని చెప్పారు. కొన్నిసార్లు ప్రపంచమంతా తనకు వ్యతిరేకంగా ఉందనే భావన కలిగేదని వెల్లడించారు. ముఖ్యంగా ప్రతికూల వ్యాఖ్యలు మనకు తెలియకుండానే మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక దశలో తనను ఎవరూ ఇష్టపడరనే భావన కూడా కలిగిందని తెలిపారు. అందుకే సోషల్ మీడియా నుంచి దూరంగా ఉండటం తనకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని చెప్పారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల తన జీవితంలో ఎంతో స్వేచ్ఛ లభించినట్లు అనిపిస్తోందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చాలా సంతోషంగా ఉన్నానని, సామాజిక మాధ్యమాల్లో ఉండకపోవడం వల్ల తనకు ఎలాంటి అసంతృప్తి లేదని తెలిపారు. తాను మళ్లీ సోషల్ మీడియాలోకి రావాలని తన నిర్వాహకులు సూచించిన విషయాన్ని కూడా ఆమె వెల్లడించారు. సోషల్ మీడియా ఖాతాను తిరిగి ప్రారంభించకపోతే ఆర్థికంగా చాలా నష్టపోతానని వారు చెప్పినట్లు తెలిపారు. అయితే డబ్బు కంటే తనకు లభిస్తున్న మానసిక ప్రశాంతతే ముఖ్యమని వారికి చెప్పినట్లు ఐశ్వర్య లక్ష్మి వెల్లడించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటంతో బ్రాండ్ ప్రచారాల విషయంలో కూడా కొన్ని అవకాశాలను వదులుకోవాల్సి వస్తుందని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. తాను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయలేనని స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో ప్రచారం చేయకపోయినా ప్రజలు తనను సినిమాల ద్వారానే గుర్తుపెట్టుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

# ఊరిలో ఒక నక్క ఉండేది.. బాలకృష్ణ వాయిస్‌తో ఫహద్ ఫాసిల్ 'డోన్ట్ ట్రబుల్ ది ట్రబుల్' ట్రైలర్



మాలీవుడ్ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తున్న తెలుగు డెబ్యూ ఫిల్మ్ ఇశీతొ ంతీశీబఎశ్రీవ్ ప్రు ంతీశీబఎశ్రీవ. ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రాన్నిబాహుబలి ఫేం ఆర్కా మీడియా వర్క్ తెరకెక్కిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. శశాంక్ యేలేటి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఊరిలో ఒక నక్క ఉండేది.. దానికి రెండు విషయాలు చాలా బాగా తెలుసు.. ఒకటి డబ్బులు.. రెండోది ట్రబుల్ అంటూ బాలకృష్ణ వాయిస్ ఓవర్‌తో షురూ అయింది ట్రైలర్. ఎక్కడ డబ్బులున్నా అది వాసనతో పసిగట్టేసేది.. ఎక్కడ ట్రబుల్ ఉన్నా అది తప్పించుకుని పారిపోయేది. ఒక రోజు డబ్బులు, ట్రబుల్ ఒకేసారి ఎదురయ్యాయి. నక్కకు డబ్బులు మాత్రమే కనిపించాయి.. కానీ దాని పక్కనే ట్రబుల్ కనిపించలేదు.. అంటూ సాగుతున్న ట్రైలర్ ఫహద్ ఫాసిల్‌తోపాటు సారా పాలేకర్ మధ్య సన్నివేశాలతో కొంచెం ఫన్, కొంచెం సీరియస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఆర్కా మీడియా వర్క్స్, ఎస్ ఎస్ రాజమౌళి కుమారుడు ఎస్‌ఎస్ కార్తికేయ ్రాష్ట్రశీఖఅఅ్ దీబంఱఅవం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఎస్‌ఎస్ రాజమౌళి సమర్పిస్తున్న ఈ మూవీకి కాలభైరవ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 2న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా ఈ మూవీని విడుదల చేస్తున్నారు.



# మరోసారి విజయ్ దేవరకొండ-రష్మిక జోడీ మ్యాజిక్..

## 'రణబాలి' నుంచి 'ఏందయ్యా స్వామి' పాట విడుదల

టాలీవుడ్‌లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన జోడీల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట మరోసారి 'రణబాలి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఏందయ్యా స్వామి' అనే పూర్తి పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఏందయ్యా స్వామి' పాటకు అజయ్--అతుల్ సంగీతం అందించారు. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ పాటను ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా సంగీతాన్ని తీర్చిదిద్దారు. పాటలోని సాహిత్యం కూడా గ్రామీణ ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించేలా సాగుతుంది. "ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది" అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదజాలం, జానపద బాణీ, మెలోడీ కలయిక పాటకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో ఈ జోడీకి వచ్చిన ఆదరణ నేపథ్యంలో.. 'రణబాలి'లో వీరిద్దరినీ కలిసి చూడటంపై అభిమానుల్లో మొదటి నుంచే ఆసక్తి ఉంది. తాజాగా విడుదలైన పాటలో వీరిద్దరి మధ్య కనిపించే ప్రేమ, భావోద్వేగాలు, సహజమైన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాత్రలకు తగ్గట్టుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పాటలోని దృశ్యాల్లో పల్లెటూరి వాతావరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది. 'ఏందయ్యా స్వామి' పాట విడుదలైన వెంటనే ప్రేక్షకుల నుంచి స్పందన మొదలైంది. ముఖ్యంగా పాటలోని జానపద శైలి, సంగీత కూర్పు, సాహిత్యం గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. విజయ్ దేవరకొండ--రష్మిక జోడీని మరోసారి తెరపై చూడబోతుండటంతో వారి అభిమానుల్లోనూ ఈ పాటపై ఆసక్తి కనిపిస్తోంది. గాయకుల ఆలాపన, సాహిత్యానికి అనుగుణంగా రూపొందించిన దృశ్యాలు పాటకు ప్రత్యేకమైన వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

# పుష్పలో ఆ రోల్ నేనే చేయాల్సింది: శివాజీ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ నటుడు శివాజీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన పుష్ప మూవీ గురించి ఆయన మాట్లాడారు. కోర్టు మూవీ హీరో నటించిన తెల్లకాగితం ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు హాజరైన ఆయన పుష్ప సినిమా గురించి కామెంట్స్ చేశారు. ఆ మూవీలో కీలక పాత్రపై ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎవరికి ఏ పాత్ర రాసిపెట్టి ఉంటే వాళ్లకే దక్కుతుందన్నారు. పుష్ప చిత్రంలో సునీల్ పోషించిన రోల్ మొదట తనకే వచ్చిందని శివాజీ వెల్లడించారు. మంగళ శీను పాత్ర నేను చేయాల్సిందని తెలిపారు. కానీ మనం ఎంత అనుకున్నా.. విధి ఒకటి రాసి పెట్టి ఉంటుందని శివాజీ అన్నారు. అది సునీల్ ఖాతాలోకి వెళ్లాలని రాసిపెట్టి ఉందన్నారు. అందుకే సునీల్ మంగళం శీనుగా మిమ్మల్ని అలరించాడని తెలిపారు. ఆ క్యారెక్టర్‌లో సునీల్ అద్భుతంగా నటించారని కొనియాడారు. అలా మంగళం శ్రీను పాత్ర వెనుక ఉన్న అసలు నిజాన్ని రివీల్ చేశారు. ఈ సందర్భంగా తెల్ల కాగితం సినిమాతో తనకున్న అనుబంధాన్ని శివాజీ గుర్తుచేసుకున్నారు. రాజమండ్రి నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ తన వద్దకు వచ్చిందన్నారు. ఈ కథ వినగానే విపరీతంగా నచ్చడంతో తానే స్వయంగా నిర్మించాలని కూడా భావించినట్లు చెప్పారు. ఒక చిన్న టౌన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మూవీ హీరో హర్ష్ రోషన్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవాలని కోరుకుంటున్నట్లు శివాజీ తెలిపారు.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176